AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKNR'S Technologies Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure

aashithanews | akshithatelugudaily

మంగళవారం, ఆగస్టు 26, 2025 | సంపుటి : 15 సంచిక : 289 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

## ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు తగదు

విపక్షాల తీరును తప్పు పట్టిన అమిత్ షా



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం మిగతా 2లో..

## సీఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ గణేష్ అడ్‌హక్ కమిటీ సభ్యులు కలిశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ నేతృత్వంలో శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి 2025 నవరాత్రి ఉత్సవాలకు సీఎంను అడ్‌హక్ కమిటీ ఆహ్వానించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కూడా కలిశారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు మిగతా 2లో..



## చదువుల వేదిక కాదు
# చర్చల వాహిక

### స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా ఉస్మానియా

తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం

స్వరాష్ట్ర ఆకాంక్షకు దిక్సూచి

పక్షం రోజుల్లో కోదండరాంను ఎమ్మెల్సీ చేస్తా

తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా

ఓయూకు పూర్వ వైభం

యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ

ఓయూలో సీఎం రేవంత్





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్దంగా వ్యవహరించనున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలన్నారు. సోమవారం ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన మిగతా 2లో..

## ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

అమెరికా సుంకాలపై మోడీ పరోక్ష వ్యాఖ్య

గుజరాత్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



అహ్మదాబాద్,అక్షిత ప్రతినిధి: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి పరోక్షంగా స్పందించారు. 'ఎంత ఒత్తిడి వచ్చినా.. రైతులకు హాని జరగనివ్వం' అని చెప్పారు. సోమవారం మిగతా 2లో..

## యూరియా కోసం ఎంతటి పోరుకైనా సిద్ధం

యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

మంత్రి తుమ్మల



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: యూరియా కోసం కేంద్రంతో ఎంతటి పోరుకైనా సిద్ధమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. యూరియా లెక్కల విషయమై తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో మిగతా 2లో..

## భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

భారత్‌తో ట్రంప్ గిల్లి కజ్జాలు



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి: భారత్‌తో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గిల్లి కజ్జాలను కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్, అమెరికా మిగతా 2లో..

## గులాబీ ఇక కనుమరుగే

రాజకీయ ముఖచిత్రంలో అదృశ్యం

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



కరీంనగర్, అక్షిత ప్రతినిధి : రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యేల సంగతి తర్వాత... ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. జస్టిస్ ఘోష్ కమీషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత మిగతా 2లో..

## బడే భాయ్..చోటే భాయ్ ఇద్దరు ఇద్దరే

ఉద్యోగాల పేరుతో టోపీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా మిగతా 2లో..




## నిరసన జ్వాలలను చల్లార్చలేరు

విద్యార్థుల అరెస్ట్ అప్రజాస్వామికం

ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత మిగతా 2లో..



## ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?

రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం

4 గురు మంత్రుల్ని అరెస్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది

ప్రధాని, సీఎంల తొలగింపు

బిల్లుపై ఒవైసీ తీవ్ర అభ్యంతరం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ప్రధానమంత్రిని పదవి నుంచి తొలగించే అధికారం రాష్ట్రపతికి నిజంగా ఉంటుందా? అని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్రం ప్రతిపాదిస్తున్న బిల్లులను ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఈ ప్రతిపాదిత బిల్లులు మిగతా 2లో..

## కోదండరాంపై మొసలి కన్నీరు

ఉస్మానియాకు వేయి కోట్లు ప్రకటించాలి

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ డిమాండ్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి సొల్లు పురాణం మాట్లాడారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదండరాం పట్ల రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. రేవంత్ రెడ్డిని హీరోగా పెట్టి ఆహా నా పెళ్లంట సినిమా తీయాలని ఎద్దేవా చేశారు. ఓయూకు వెయ్యి కోట్లు ఇవ్వాలన్నారు. కోదండ రామ్ సీఎం పదవికి రేవంత్ రెడ్డి కంటే అర్హుడు అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి నుంచి దిగిపోయి కోదండరామ్ కు సీఎం పదవి మిగతా 2లో..

## గులాబీ ఇక కనుమరుగే

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు.జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాసకు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగాల ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు. దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరీపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి. కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన వీరినాక్షి నటరాజన్.. ఓట్ చోరిని ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

## భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్య వర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు.

2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోద యోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు. శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనెట్‌కు పంపే సమయంలో మస్క్ ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోద ముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమి కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగు దేశాలతో భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూఢిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకు తీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు. అమెరికా అనుసరించే పాక్-అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు. వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని అనుకునేలా చేస్తున్నారు. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉంటుంది.

## నిరసన జ్వాలలను చల్లార్చలేరు

(మొదటి పేజీ తరువాయి)



హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాజ్ఞలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాల్కె గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి వీరీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టుకున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

## సీఎంకు ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీల ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానించింది. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చదువుల వేదిక కాదు
# చర్చల వాహిక

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివన్నారు. చదువుతో పాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు.యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు.. సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినేనన్నారు. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకు రావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే



రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నామని చెప్పారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది

స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగు పెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలన్నారు. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు వీరికు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు..

ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా.. పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీలో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు తగదు



(మొదటి పేజీ తరువాయి)

లేదు. ఆయన్ని సంప్రదించలేక పోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు.

## బడే భాయ్..చోటే భాయ్
# ఇద్దరు ఇద్దరే

(మొదటి పేజీ తరువాయి)

కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామిని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటి పండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి... కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టుబడులు, పరిశ్రమలు, విభజన హామీలు అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బనకచర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో వీరిటింగ్ పెట్టుకున్నారు.

# కోదండరాంపై మొసలి కన్నీరు

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించాలని సూచించారు. నేను రాజకీయాల్లోకి రియల్ ఎస్టేట్ దందాల కోసం రాలేదన్నారు. నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల కోసం పనిచేశానని స్పష్టం చేశారు. మా కష్టానికి, త్యాగానికి విలువ లేదా? ఎరుకుల బిడ్డ కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ ఇస్తే అడ్డుకున్నారని అన్నారు. మేము కోదండరాంను అడ్డుకోలేదు. మా గొంతుకోయడం కోసం కోదండరాంను రేవంత్ రెడ్డి అడ్డుపెట్టారన్నారు. కోదండరాంతో రేపు పొద్దున మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోదండరాంను నిలబెట్టాలని సవాల్ విసిరారు. కోదండరాంను లిటిగేషన్ లో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. సీఎం కుర్చీని గౌరవించాలని అంటున్న రేవంత్ రెడ్డి మంత్రి పదవిని, వైస్ ఛాన్సలర్ పదవిని ఎందుకు గౌరవించడం లేదన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అంటే అందరికి ఆత్మీయత ఎక్కువ. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సావాస దోషాలతో రేవంత్ రెడ్డి లైన్‌లో నడుస్తున్నారన్నారు. అప్పులపై స్పీకర్ అబద్దాలు చెప్పారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.3 లక్షల 50 వేల 520 కోట్లు అని పార్లమెంటులో కేంద్రమంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి దింపి స్పీకర్ ప్రసాద్ కుమార్ సీఎం కావాలన్నారు. పార్లమెంట్‌లో రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి అప్పులపై సమాధానం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ కోసం యాదయ్య, శ్రీకాంతాచారిఆత్మబలిదానాలు చేసుకుంటే రేవంత్ మాత్రం చంద్రబాబు నాయుడు సంకలో ఉన్నారని ఎద్దేవా చేశారు. నేను కుమార్‌ను ఓయూ వైస్ ఛాన్సలర్ ను చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. దీంతో రేవంత్ రెడ్డి ఫ్యూడలిజం, భూస్వామ్య మనస్తత్వం బయట పడిందన్నారు. ఓయూలో కాళేశ్వరం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు . జీవో 29 పేరు మీద రేవంత్ రెడ్డి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. కోర్టుల్లో ఉన్న అంశాల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కోర్టులను, కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు నిరుద్యోగులు బస్సులు వేసుకుని రాష్ట్రం మొత్తం తిరిగారు. 60 వేల ఉద్యోగాలు రేవంత్ రెడ్డి గుర్తించిన ఉద్యోగాలా? సృష్టించిన ఉద్యోగాలా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారం లోకి వస్తుందని రేవంత్ రెడ్డికి భయం మొదలైంది. ఉస్మానియా భూములను బీఆర్ఎస్ ప్లాట్లు చేసుకుని అమ్ముకుంటారని రేవంత్ రెడ్డి అంటున్నారు.

## ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

అహ్మదాబాద్‌లో రూ.5,400 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల పనులను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. తమ ప్రభుత్వం తట్టు-కునే బలాన్ని పెంచుకుంటూనే ఉంటు-ందని అన్నారు. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశుపోషకులకు ఎటు-వంటి హాని జరగనివ్వదని అన్నారు. నేడు ప్రపంచంలో, ప్రతి ఒక్కరూ ఆర్థిక ప్రయోజనాల ఆధారంగా రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్నారు. ఈ అహ్మదాబాద్ గడ్డ మీద నుంచి చెబుతున్నా.. చిన్న పారిశ్రామికవేత్తలు, రైతులు, పశు పోషకులు.. అందరికీ, నేను మీకు పదే పదే హామీ ఇస్తున్నా. మీ ప్రయోజనాలు మోడీకి అత్యంత ముఖ్యమైనవి. ఎంత ఒత్తిడి వచ్చినా, తట్టుకునే శక్తిని మనం పెంచుకుంటూనే ఉంటాం అని చెప్పారు. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలంటూ డోనాల్డ్ ట్రంప్.. భారత్ పై భారీ సుంకాలు విధించాడు. రెండు సార్లు 25 శాతం చొప్పున మొత్తం 50 శాతం అదనపు సుంకాలను విధించాడు. తాము చెప్పినట్లు- వినకపోతే.. భారత్ మరిన్ని సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## యూరియా కోసం ఎంతటి పోరుకైనా సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎటలో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవరకైనా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

## ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రిమండలి సలహా మేరకే రాష్ట్రపతి నడుచుకోవాలని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఒవైసీ గుర్తుచేశారు. అలాంటప్పుడు, దానికి విరుద్ధంగా ప్రధానిని తొలగించే అధికారాన్ని రాష్ట్రపతికి ఎలా కట్టబెడతారని ఆయన నిలదీశారు. ఏ రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రిని రాజీనామా చేయించగలరా? అని పీటీఐతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. ఈ బిల్లుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కూడా కేంద్రం హరిస్తుందని ఒవైసీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే ఏ రాష్ట్రంలోనైనా నలుగురైదుగురు మంత్రులను అరెస్టు చేయగలదని, అలా జరిగితే ఆ రాష్ట్ర ప్రభుత్వం సులభంగా కూలిపోతుందని ఆయన అన్నారు. "ఇక రాష్ట్రాలకు స్వేచ్ఛ ఎక్కడ ఉంటుంది? అంతా మీ నియంత్రణలోనే ఉంటుంది కదా" అని కేంద్రంపై మండిపడ్డారు. ఈ బిల్లుల ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో పోలీసు రాజ్యాన్ని సృష్టించాలని చూస్తోందని ఆయన విమర్శించారు. ఇది రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి విరుద్ధమని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను అస్థిరపరిచే ప్రయత్నమని దుయ్యబట్టారు. బీజేపీకి నిజంగా నైతిక విలువలపై నమ్మకం ఉంటే, అరెస్ట్ అయిన నాయకులు తమ పార్టీలో చేరకుండా ఒక చట్టం తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు.

## వైభవోపేతంగా ప్రశాంతంగా గణేష్ నవరాత్రి

# ఉత్సవాల నిర్వహణ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి**

**ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి**

**ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు**

**నవరాత్రి ఉత్సవాలు వినాయక నిమజ్జనం పై ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వైభవోపేతంగా ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా వైభవోపేతంగా జరగాలని అన్నారు.వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు క్రేన్లు విద్యుత్ సరఫరా త్రాగునీరు లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని మద్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని 108 వాహనం పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు క్రెయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు.

నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్ ఫైర్ విద్యుత్ హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు.గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.

నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్ కేబుల్ లను సరి చేయాలని అన్నారు.ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు.ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు.వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉత్సవ సభ్యులు పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు.

నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ నగరాలు పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పోలీస్ బందోబస్తు విద్యుత్ సరఫరా ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు.

అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ పద్మ శ్రీ టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి వేణుగోపాల్ రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్ ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్ జిల్లా రవాణా అధికారి వెంకట రమణ ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ ఎఫ్ఆర్ఓ నాగేశ్వర రావు ఈఈ పంచాయతీ రాజ్ యు మహేష్ బాబు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్ మున్సిపల్ కమీషనర్లు తహశీల్దార్లు స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్ కార్యదర్శి జైపాల్ రెడ్డి కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించండి..

**పర్యవరణాన్ని కాపాడండి...**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



మట్టి వినాయకులను పూజించడం,పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని,వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని అన్నారు.వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు,నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు.జిహెచ్ఎంసిమున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్,వెలిమల పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి,నాగరాజు,రవీందర్ రెడ్డి,కొమరయ్య,శ్రీశైలం, మల్లారెడ్డి,శ్రీ పాల్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య**

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ః**



సోమవారం రోజు మినీ మీటింగ్ హాల్లోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పురోగతి పై యం పి డి ఓ, మున్సిపల్ కమిషనర్లు, యం పి ఓ లు, హౌసింగ్ సిబ్బంది తో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని మండలాల వారీగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విప్ ఆలేరు శాసన సభ్యులు మాట్లడుతూ జిల్లా లో ప్రతి మండలం లో ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లా లో 9398 ఇండ్లు మంజూరు కాగా,7719 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మార్కౌట్ చేపట్టడం జరిగిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద లబ్దిదారులకు నీడ కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే విధంగా లబ్దిదారులును ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. ఇప్పటి వరకు మంజూరు అయిన ఇళ్లన్ని 100శాతం పనులు ప్రారంభం కావాలని తెలిపారు. చాలా మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులు పూర్తి చేసుకోవడానికి ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణపు పనుల బట్టి వారి ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జెడ్పి సీఈవో శోభారాణి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, ఏ ఈ శ్రీరాములు, ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ చామకూరి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 19వ డివిజన్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వార్డు ఆఫీసర్ అనురాధ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కంపసాటి వెంకన్న కన్నెబోయిన ముత్తయ్య మేస్త్రి వెంకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ దీటుగా విద్యాబోధన



**త్రిపురారం అక్షిత న్యూస్ ఆగస్టు 25**

త్రిపురారం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థినిలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి న్యాప్కిన్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూల్లకు దీటుగా విద్యాబోధన ఉందని అన్నారు అలాగే విద్యార్థులు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు చదువుతూనే సమాజంలో తగిన గుర్తింపు వస్తుందన్నారు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సువర్ణ త్రిపురారం మండల మహిళా అధ్యక్షురాలు ధనావత్ పద్మ, పడుషాల సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## నరసింహారావు కుటుంబానికి కాంగ్రెస్ అండ

**ఆయన మృతి తీరనిలోటు**

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసింహారావు విద్యుత్ ఘాతంతో మృతి చెందటం అత్యంత బాధాకరమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామంలోని మృతుడు నివాసంలో నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసింహారావు మృతి చెందటం



గ్రామానికి, పార్టీకి తీరని లోటని అన్నారు. నరసింహారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, మాజీ ఎంపీపీ యాతాకల జ్యోతి మధుబాబు, పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్,మాజీ సర్పంచులు పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి, రామిని విజయవర్ధన్ రెడ్డి, పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, మొక్కా బిక్షపతి, గడ్డం మల్లేష్ యాదవ్, సోమగాని రవి, వేల్పుల సోమయ్య, పోలంపల్లి వీరయ్య, కటికల పుల్లయ్య, ఉమా రఘువీర్, మొలుగూరి ఉపేందర్, కలకొండ ఉపేందర్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించలని బిఆర్ఎస్ డిమాండ్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

తెలంగాణలో రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని,యూరియా కోసంరైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. యూరియా కోసం రైతులు ఫర్టిలైజర్స్ దుకాణాలు, రైతు వేదికల వద్ద నిరీక్షణ చేసిన కూడా రైతులకు యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వేదికల వద్ద పోలీసుపహారాలో యూరియా అందించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా ప్రకారం 4.48లక్షల టన్నుల యూరియాను అందజేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గజ్జె వెంకటేష్, బొచ్చు కిషన్, మ్యాకల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల ఇరు ప్రక్కల విపరీతంగా పెరిగిన చెట్లు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు

**ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు చెట్లు తొలగింపు**

**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**





కొండమల్లేపల్లి మండల పరిధిలోని చెన్నమనేని పల్లిలోని రామావత్ తండా నుండి జెటావత్ తండా సుమారు 0.5 మీటర్ చెన్నంనేని పల్లి నుండి జెటావత్ తండా వరకు సుమారు 1.5 వరకు రహదారుల వెంబడి రాక పోకలకు ఇబ్బందిగా చెట్లు విపరీతంగా పెరిగి రైతులకు,మూగ జీవాలు, వాహనాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.ఈ విషయాన్ని స్థానిక నాయకులు మైనంపాటి అశ్విన్ రెడ్డి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి దృష్టి కి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్య లు శ్రీ నేనావత్ బాలు నాయక్ ఆదేశాను సారం స్వంత ఖర్చులతో జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెట్లను తొలగించారు.

అందుకు తండా వాసులు సమస్యను త్వరిత గతిన పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

**పురోహితులు కొంపల్లి కృష్ణ శాస్త్రి**

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**



ఆలయ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పురోహితులు కొంపల్లి కృష్ణ శాస్త్రి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన తాటి వీణ మాధురి,విక్రాంత్ రెడ్డి,ఇంజం సుమలత,రాకేష్ రెడ్డి దంపతులు 50 వేల రూపాయలు విలువగల మూల విరాట్లకు కిరీటాలు గర్భగుడికి స్టీల్ గేట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల దేవాలయానికి సహకరిస్తేనే దేవాలయాల అభివృద్ధి చెందుతాయని అవసరమైనటు వంటి వస్తువులను అందజేయాలని కోరారు.దాతలను అభినందించారు.స్వామివారికి కిరీటాలను ధరింపజేశారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పద్మ,పుష్పలత రిత్విక్ రెడ్డి,ఐరా రెడ్డి,గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కె లక్ష్మణ్‌ను కలిసిన బిజెపి నాయకులు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి విచ్చేసి, స్వామివారికి పట్నం వేసి మొక్కులు చెల్లించి దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి చేర్యాల మండలం అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు, పార్టీ నాయకులు డాక్టర్ కే లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించినారు.

www.aakshitha.com
People's voice అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# సంపాదకీయం...

*విద్య వైద్యం అటుంచి.. ఉచితాలకు పరుగో పరుగు పెడుతుండ్రు. ఓట్ల కోసం తాయిలాలు ప్రకటించడం... ఆయా గ్యారెంటీల అమలుకు అప్పులు తేవడం పరిపాటిగా మారింది. ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించి... ఓట్లు దండుకుని హామీల అమలుకు ప్రభుత్వాలు విలువైన ఆస్తులను వేలం పెట్టి... భూములను తెగనమ్మాల్సిన పరిస్థితి. పేదలకు అందాల్సింది విద్య, వైద్యం. చదువులు, రోగాలకు చెల్లించే లక్షలతో పేదలు మరింత ఆర్థిక దరిద్రంలోకి వెళుతుండ్రు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్య పేదల దరి చేరితే ఉజ్వల భవిష్యత్తు పొందుకోవచ్చు. తిని తినక ఏడాదంతా కూడబెట్టి వచ్చే రోగాలకు ప్రైవేట్ ఆసుపత్రులకు లక్షలు, లక్షలు చెల్లించి ప్రాణాలను కాపాడుకొంటుండ్రు.కాకతాళీయమైన ఉచితాలకు ఎసరు పెట్టి విద్య, వైద్యం పేదలకు ఆయా ప్రభుత్వాలు అందిస్తే... ఆయా రాష్ట్రాల ప్రజలను పేదరికం నుంచి గట్టెక్కించే వీలుంటుంది. కానీ ప్రస్తుత పాలక ప్రభుత్వాలు ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావించే పరిస్థితి.*

# ఉచితాలకు పరుగో పరుగు

విద్య వైద్యం అటుంచి.. ఉచితాలకు పరుగో పరుగు పెడుతుండ్రు. ఓట్ల కోసం తాయిలాలు ప్రకటించడం... ఆయా గ్యారెంటీల అమలుకు అప్పులు తేవడం పరిపాటిగా మారింది. ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించి... ఓట్లు దండుకుని హామీల అమలుకు ప్రభుత్వాలు విలువైన ఆస్తులను వేలం పెట్టి... భూములను తెగనమ్మాల్సిన పరిస్థితి. పేదలకు అందాల్సింది విద్య, వైద్యం. చదువులు, రోగాలకు చెల్లించే లక్షలతో పేదలు మరింత ఆర్థిక దరిద్రంలోకి వెళుతుండ్రు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్య పేదల దరి చేరితే ఉజ్వల భవిష్యత్తు పొందుకోవచ్చు. తిని తినక ఏడాదంతా కూడబెట్టి వచ్చే రోగాలకు ప్రైవేట్ ఆసుపత్రులకు లక్షలు, లక్షలు చెల్లించి ప్రాణాలను కాపాడుకొంటుండ్రు.కాకతాళీయమైన ఉచితాలకు ఎసరు పెట్టి విద్య, వైద్యం పేదలకు ఆయా ప్రభుత్వాలు అందిస్తే... ఆయా రాష్ట్రాల ప్రజలను పేదరికం నుంచి గట్టెక్కించే వీలుంటుంది. కానీ ప్రస్తుత పాలక ప్రభుత్వాలు ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావించే పరిస్థితి. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికి తిరిగి రేషన్ కార్డులు, రేషన్ సరుకులు కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డు సభ్యులు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డగోలుగా కిలో రుపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు. దీంతో ఆసుపత్రులు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు.అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారా చేసేస్తున్నారు. గతంలోనూ ... ప్రస్తుతం కూడా అదే తంతు సాగుతుంది. మోడీ మొదలుకుని చంద్రబాబు, రేవంత్ వరకు ఇదే పనిలో నిమగ్నమయ్యారు. ఇలా ఉచిత పథకాలతో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించవచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కన పెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తి చేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులకు తగు చేయూత అందించాలి. కుటీర పరిశ్రమలు, చిన్న మధ్య తరహా పరిశ్రమలతో యువతను ఉపాధి మార్గాల వైపు దృష్టి మర్చాలి.

అలాంటివి ఇవ్వడం వల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దతకు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలు చేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజసమా? కాదా? అన్నది ముఖ్యమే. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించి చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధులను హెచ్చించే వీలుంటుంది. ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనుక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేల కోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సీఎం జగన్ పథకాలను ప్రకటించడం నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకుప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సిన తరుణం ఆసన్నమైంది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరుగా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకన్కైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదల పేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయ పడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్‌వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో? ఏది అనుచితమో? చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏదిఅనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చ చేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవరకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే.. పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్ధంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకోగలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల






సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఉచిత పథకాలపై దేశ వ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికి నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లమెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి. ఓ వైపు ఉచితాలు ఇస్తూ మరో వైపు మన జేబులకు పన్నుల రూపంలో తూట్లు పొడుస్తున్నారు. ఉచితాలు ఎంతవరకు? ఏది మంచి చెడు... ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకుండా... సామాన్యులపై పన్నుల భారం పడకుండా సహేతుకమైన చర్చ జరిగితే దేశ మనుగడ.. ప్రగతికి కాసింత చోటిచ్చినట్లు అవుతుంది.

---

## బిఎల్‌ఆర్ హెూటల్ కేఫ్ ప్రారంభించిన ఖమ్మం నగర మేయర్ నీరజ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం చెరువు బజార్ బోనకల్ క్రాస్ రోడ్డు లో బిఎల్‌ఆర్ హెూటల్ కేఫ్ ని ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యజమాని సయ్యద్ ఉద్దండు- సొందు బీ మేయర్ కు పూల మొక్క బహకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నాణ్యమైన ఆహార అబద్ధాలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ పాతిమా జోహారా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాహెబ్ ముస్లిం మైనార్టీ నాయకులు టెలికాం అడ్వైజింగ్ మెంబర్ ఇమామ్ బాయ్ స్థానిక కార్పొరేటర్ మాదూరి ప్రసాదు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి డివిజన్ నాయకులు మాదూరి సైదారావు హృదయపూర్వక సంఘం నాయకులు షేక్ జానీ ఆరిఫ్ మిలిటరీ హెూటల్ ఎండి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మట్టి గణపతులనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

**పర్యావరణవేత్త గోకా రామస్వామి పిలుపు**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

గణేష్ చతుర్థి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని వన ప్రేమి, పర్యావరణవేత్త గోకా రామస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పక్కన పెట్టి, కేవలం మట్టితో చేసిన గణపతులనే పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

**మనమే దేవుడిని సృష్టించే పండుగ**

రామస్వామి మాట్లాడుతూ, దేవుడు మనల్ని సృష్టిస్తే, వినాయక చవితి రోజు మాత్రం మనం దేవుడినే సృష్టిస్తాం. పార్వతీదేవి మట్టితో వినాయకుడిని చేసి ప్రాణ ప్రతిష్ట చేసినట్టే, మనం కూడా మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలి. ఇది పండుగకు నిజమైన అర్థాన్ని, పర్యావరణానికి గౌరవాన్ని ఇస్తుంది,అని అన్నారు.

**కాలుష్య రహితంగా వేడుకలు**

వినాయక నవరాత్రులను శబ్ద, వాయు, జల కాలుష్యాలకు దూరంగా జరుపుకోవాలని రామస్వామి సూచించారు. "గణపతిని ఎత్తుతో కాకుండా భక్తితో పూజిద్దాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి కాలుష్యం, రసాయన రంగుల వల్ల గాలి కాలుష్యం, భారీ శబ్దాల వల్ల ధ్వని కాలుష్యం పెరుగుతాయి. ఇవన్నీ మన పర్యావరణానికి, ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తాయి. అందుకే ఈసారి మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని ఆయన వివరించారు. ఈ పండుగ మన ప్రకృతితో మనకున్న బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

---

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు



దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 85 ఫిర్యాదులు రాగా, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 50, ఇతర శాఖలకు సంబంధించి 35 పీర్యాదులు వచ్చాయి.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

---

## జర్నలిస్టుల సంక్షేమం టియుడబ్ల్యూజే(ఐ జె యు)తోనే సాధ్యం..

**వచ్చేనెల ఐదు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి..**

**మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టి యు డబ్ల్యూ జె ) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18





నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, మహమ్మద్ గౌస్ బాయ్ స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్ పాషా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

---

## "రైతులకు యూరియా సరఫరాలో కాంగ్రెస్ విఫలం": నెక్కొండ, నల్లబెల్లిలో బీఆర్‌ఎస్ ధర్నా

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై బీఆర్‌ఎస్ పార్టీ తమ నిరసనను ఉధృతం చేసింది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ, నల్లబెల్లి మండల కేంద్రాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించాయి.

ఈ సందర్భంగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**స్థానిక ఎమ్మెల్యేపై పెద్ది విమర్శలు**

నియోజకవర్గంలో వేలాది మంది రైతులు







యూరియా కోసం ఆందోళన చేస్తుంటే, నర్సంపేట స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పట్టించుకోకపోవడం దారుణమని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. "గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎప్పుడూ యూరియా కొరత రాలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వానికి కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదు" అని విమర్శించారు.

రైతుల యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి
# తప్పుకున్న డ్రీమ్11

### ధ్రువీకరించిన బీసీసీఐ..!






**న్యూఢిల్లీ:** టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 తప్పుకుంది. బీసీసీఐతో జరిగిన రూ.358కోట్ల ఒప్పందం నుంచి గడువుకు ముందు అర్థాంతరంగా డ్రీమ్11 రద్దు చేసుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఒప్పందం నుంచి వైదొలగాలని ఫాంటరీ స్పోర్ట్స్ కంపెనీ నిర్ణయించుకుంది. బీసీసీఐతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్ 2025 ఆమోదం నేపథ్యంలో ఒప్పందం ముగిసిందన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థతో బీసీసీఐకి ఒప్పందం ఉండదన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల డ్రీమ్ 11 ప్రతినిధులు బీసీసీఐ కార్యాలయానికి చేరుకొని టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా ఇకపై కొనసాగలేమని సీఈవో హేమంగ్ అమీన్ అధికారికంగా బీసీసీఐకి వెల్లడించారు.

ఒప్పందం రద్దయిన నేపథ్యంలో రాబోయే ఆసియా కప్‌లో భారత జట్టు డ్రీమ్ 11 లోగో లేకుండానే మైదానంలోకి దిగబోతున్నది. బీసీసీఐ త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ జారీ చేసే అవకాశం ఉంది. బైజు స్థానంలో 2023లో బీసీసీఐ స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్ ఒప్పందం విలువను రూ..358 కోట్లుగా నిర్ణయించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలిగింది. ఈ నిర్ణయం భారతదేశంలో క్రికెట్ నియంత్రణ మండలిపై మాత్రమే కాకుండా క్రీడా ప్రపంచంపై ప్రభావం కనిపించనున్నది. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు స్పాన్సర్‌గా ఉంది. డ్రీమ్ 11కు పలువురు క్రికెటర్లు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారు. ఇందులో మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా వంటి అగ్ర క్రికెటర్లు ఈ జాబితాలో ఉన్నారు. 2020లో భారత్-చైనా మధ్య ఉద్రిక్తతల సమయంలో వీవో ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను వదులుకున్న సమయంలో డ్రీమ్11 కొంతకాలం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. తాజాగా డ్రీమ్11 అకస్మాత్తుగా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకోవడం బీసీసీఐకి ఇబ్బందికరంగా మారింది. కొత్త స్పాన్సర్‌ను వెతికిపట్టుకోవడం సవాల్‌గా మారింది. అయితే, దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక లీగ్‌లు, ఆటగాళ్లపై కనిపించనున్నది.

ఆసియా కప్ ఈ ఏడాది సెప్టెంబర్ రెండోవారం చివరలో మొదలుకానున్నది. దాంతో బీసీసీఐకి స్పాన్సర్స్‌ను తక్కువ సమయంలో వెతకాల్సి ఉంది. ప్రస్తుతానికి ఆటగాళ్ల జెర్సీలపై లోగో కనిపించదు. ఇది బ్రాండ్ విలువ, ఆదాయం రెండింటిని ప్రభావితం చేయనున్నది. 2020లో వివో వైదొలిగిన తర్వాత డ్రీమ్-11 ఐపీఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్‌గా వ్యవహరించిన సమయంలో ఇదే పరిస్థితి నెలకొంది. డ్రీమ్ 11 ఈ కంపెనీ అనేక ఐపీఎల్ ఫ్రాంచైజీలకు, అనేక మంది స్టార్ ఆటగాళ్లకు స్పాన్సర్‌గా ఉంది. కరేబియన్ ప్రీమియర్ లీగ్ భాగస్వామి. అదే సమయంలో న్యూజిలాండ్ దేశీయ లీగ్ 'సూపర్ స్మాష్' టైటిల్ స్పాన్సర్ కూడా. ఈ చిన్న టోర్నమెంట్‌లకు ఐపీఎల్ తరహాలో బలమైన ఆర్థిక మద్దతు లేదు. ఈ క్రమంలో డ్రీమ్11 ఒప్పందాలను రద్దు చేసుకున్న నేపథ్యంలో ఆయా జట్లు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకునే అవకాశాలున్నాయి.

ప్రస్తుతం ఆసియా కప్ టోర్నీకి సమయం దగ్గరపడు తున్నది. క్రికెట్ వాణిజ్య ప్రపంచంలో ఆర్థిక బలం, బ్రాండ్ విలువ రెండింటికీ స్పాన్సర్ ఉనికి కీలకమైంది. 2023లో బైజు స్థానంలో బీసీసీఐకి ప్రధాన స్పాన్సర్ హక్కులను డ్రీమ్ 11 సొంతం చేసుకుంది. ఈ స్పాన్సర్‌షిప్ ఒప్పందం ధర దాదాపు రూ.358 కోట్లు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీ ఒప్పందం నుంచి వైదొలగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం దేశంలోని పెద్ద కార్పొరేట్ సంస్థలు, ఫిన్‌టెక్ కంపెనీలు ఉండగా.. స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. టాటా, రిలయన్స్, అదానీ వంటి కంపెనీలు, జెరోధా, గ్రో వంటి కొత్త తరం ఫిన్ టెక్ కంపెనీలు పోటీపడే అవకాశాలున్నాయి. అయితే, సమయం లేకపోవడంతో, ఆచరణాత్మక ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని బీసీసీఐ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## వీడ్కోలుపై యూటర్న్

### వరల్డ్ కప్ క్యాంప్‌లో మాజీ కెప్టెన్..!



**దక్షిణాఫ్రికా:** అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడం.. ఆ తర్వాత కొద్ది రోజులకే యూటర్న్ తీసుకుంటున్నారు కొందరు. దేశం కోసమని.. తొందరపడి రిటైర్మెంట్ ఇచ్చామని కారణాలు చెబుతూ మళ్లీ మైదానంలోకి దిగుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డేన్‌వాన్ నీకెర్క్ సైతం వీడ్కోలు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఈమధ్యే దేశవాళీ క్రికెట్‌తో పునరాగమనం చేసిన 32 ఏళ్లున్న నీకెర్క్ వరల్డ్ కప్ సన్నాహక క్యాంప్‌లో చోటు దక్కించుకుందీ ఆల్‌రౌండర్.

రెండేళ్ల క్రితం నీకెర్క్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో చోటు లభించలేదనే కోపంతో ఆటకు అల్విదా చెప్పేసిందామె. అయితే.. ఫిట్‌నెస్ నిరూపించుకోలేకనే ఆమె ఎంపికవ్వలేదు. ఈ విషయాన్ని అంగీకరించిన నీకెర్క్ ఇప్పుడు వన్డే వరల్డ్ కప్ సమీపిస్తున్న వేళ యూటర్న్ తీసుకొంది. 'వీడ్కోలు వెనక్కి తీసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. వస్తూ వస్తూనే వరల్డ్ కప్ సన్నద్ధత శిబిరంలో చోటు దక్కించుకోవడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. దేశానికి ప్రాతినిధ్యం వహించడాన్ని ఎంతగా మిస్ అయ్యానో నాకు కాలం గుర్తు చేసింది. అవకాశం రావాలేగానీ మరోసారి దక్షిణాఫ్రికా జెర్సీతో చెలరేగి ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను' అని నీకెర్క్ ఇన్‌స్టాగ్రామ్‌లో తెలిపింది.

## యూఎస్ ఓపెన్‌లో హైడ్రామా..

### ఫస్ట్ రౌండ్‌లోనే మెద్వదేవ్ ఓటమి..

### రాకెట్‌ను విరగొట్టిన రష్యన్



**న్యూయార్క్:** యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో హైడ్రామా చోటుచేసుకున్నది. గ్రాండ్ స్లామ్ ఫస్ట్ రౌండ్‌లోనే మాజీ చాంపియన్ డానియల్ మెద్వదేవ్ ఓటమి పాలయ్యాడు. రసవత్తరంగా సాగిన మ్యాచ్‌లో ఫ్రెంచ్ ప్లేయర్ బెంజిమన్ బాంజీ విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఓ నాటకీయ పరిణమాం చోటుచేసుకున్నది. మూడవ సెట్‌లో మెద్వదేవ్ ఓడిపోతున్న సమయంలో.. ఓ ఫోటోగ్రాఫర్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. దీంతో చైర్ అంపైర్ మరోసారి బాంజీకి ఫస్ట్ సర్వ్ చేసే అవకాశం ఇచ్చాడు. అప్పుడు 3-6, 5-7, 4-5 స్కోరుతో బాంజీ చాంపియన్‌షిప్ పాయింట్ కోసం ఎదురుచూస్తున్నాడు.

ఫోటోగ్రాఫర్ అడ్డురావడంతో ఆ సమయంలో మెద్వదేవ్ మైదానంలో హంగామా చేశాడు. ప్రత్యర్థికి మళ్లీ ఫస్ట్ సర్వ్ ఇవ్వడాన్ని అడ్డగించాడు. ఆ తర్వాత తన అరుపులతో స్టేడియంలోని ప్రేక్షకుల్ని రెచ్చగొట్టాడు. కాసేపు ప్రేక్షకులు మెద్వదేవ్‌కు అనుకూలంగా అరిచారు. సుమారు ఆరున్నర నిమిషాల పాటు మ్యాచ్ ఆగిపోయింది. అయితే ఆ కీలకమైన మూడవ సెట్‌లో బ్రేక్ పాయింట్ సాధించిన మెద్వదేవ్ ఆ తర్వాత ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు.

ఇక నాలుగో సెట్‌లో రష్యన్ ప్లేయర్ దూకుడు ప్రదర్శించాడు. 0-6 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. ఒక్కసారి మ్యాచ్ ఉత్కంఠకు చేరింది. దాదాపు ఓటమి ఖాయనుకున్న దశలో మెద్వదేవ్.. వరుసగా రెండు సెట్లు కొట్టేసి .. మ్యాచ్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లాడు. అయితే చివరి సెట్‌లో మాత్రం ఫ్రెంచ్ ఆటగాడు బెంజిమన్ బాంజీ తన సత్తా చాటాడు. 6-4 స్కోరుతో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. దీంతో మెద్వదేవ్ ఫస్ట్ రౌండ్‌లోనే యూఎస్ ఓపెన్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది.

ఓడిన ఆవేశంలో మెద్వదేవ్ తన వద్ద ఉన్న రాకెట్లను విరగొట్టాడు. ప్లేయర్ల కుర్చీపై కూర్చుని తీవ్ర అసహనంతో రగిలిపోయాడు. రాకెట్‌ను నేలకేసి కొట్టాడు.




## బిజినెస్ Business

## ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు..

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

**ముంబై:** భారత స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలున్నాయి. ఐటీ స్టాక్స్‌లో భారీ కొనుగోళ్లు జరిగాయి. దాంతో మార్కెట్లు వారంలో తొలిరోజు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,501.06 వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,364.86 పాయింట్ల కనిష్టాన్ని చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,799.06 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 329.05 పాయింట్లు పెరిగి.. 81,635.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 97.65 పాయింట్లు పెరిగి 24,967.75 వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, మారుతి, టైటాన్ లాభపడ్డాయి.

భారత్ ఎలక్ట్రానిక్స్, ఆసియన్ పెయింట్స్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. రంగాల వారీగా చూస్తే.. ఐటీ ఇండెక్స్ 2.3శాతం పెరిగింది. రియాలిటీ ఇండెక్స్ 0.7శాతం వృద్ధిని నమోదు చేసింది. మెటల్ ఇండెక్స్ 0.6శాతం పెరిగాయి.

ఆసియా మార్కెట్లలో, దక్షిణ కొరియా కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ సానుకూల లాభాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు నష్టాలతో ట్రేడవుతున్నాయి. శుక్రవారం యూఎస్ మార్కెట్లు బాగా పెరిగాయి. సెప్టెంబర్‌లో ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు, యూఎస్‌లో వడ్డీ రేటు తగ్గుతుందనే అంచనాలు దేశీయ మార్కెట్లో ఆశావాదం నెలకొందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పరిశోధనా అధిపతి వినోద్ నాయర్ పేర్కొన్నారు.



## బ్యాంకుల క్రెడిట్‌ను పెంచుతాం

### ఆర్‌బీఐ సంజయ్ మల్హోత్రా



**న్యూఢిల్లీ:** భారతదేశ విదేశీక మారక ద్రవ్య నిల్వలు బలంగా ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. నెలలు వస్తువులను ఎగుమతి చేసేందుకు ఈ నిల్వలు సరిపోతాయన్నారు. ఆర్థిక వ్యవస్థకు ఇవి రక్షణగా ఉన్నాయని తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఆగస్టు 25, 26 తేదీల్లో ముంబయిలోని నారిమన్ పాయింట్‌లోని హెూటల్ ట్రైడెంట్‌లో వార్షిక బ్యాంకింగ్ సమావేశం ఏర్పాటు చేశాయి. ఈ సదస్సులో ఆయన ఆర్‌బీఐ గవర్నర్ పాల్గొని మాట్లాడారు. సెంట్రల్ బ్యాంకు నియమాలు, నిబంధనలను సమీక్షించేందుకు రెగ్యులేటరీ రివ్యూ సెల్‌ను ఏర్పాటుపై మాట్లాడుతూ ప్రతిపాదిత సెల్ ప్రతి ఐదు-ఏడు సంవత్సరాలకోసారి అన్ని నిబంధనలను సమీక్షిస్తుందన్నారు.

ధరల్లో స్థిరత్వం, ఆర్థిక వృద్ధి లక్ష్యంతో సెంట్రల్ బ్యాంకు ద్రవ్య విధానాన్ని కొనసాగుతుందన్నారు. ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడం కొనసాగిస్తామని.. ఇదే తమ ప్రాథమిక లక్ష్యమన్నారు. బ్యాంకు క్రెడిట్‌ను పెంచే చర్యలను ఆర్‌బీఐ పరిశీలిస్తోందన్నారు. నియంత్రిత సంస్థలు కష్టమర్ల ప్రయోజనం కోసం టెక్నాలజీలో పెట్టుబడి పెట్టాలని ఆర్‌బీఐ ఆశిస్తుందన్నా రు. ప్రపంచంలో అస్థిరంగా మారిన ఆర్థిక వాతావరణంపై స్పందిస్తూ.. మనం దాన్ని దాటి సరిహద్దులను విసర్తించాల్సి ఉందన్నారు. బ్యాంకులు, కంపెనీలు కలిసి వచ్చి పెట్టుబడులు పెంచాలని కోరారు. దేశం అస్థిర ప్రపంచ ఆర్థిక వాతావరణం గుండా వెళుతోందన్నారు. అభివృద్ధి చెందుతున్న రంగాలతో సహా బ్యాంకు రుణాలను విస్తరించడానికి వంటి చర్యలను ఆర్‌బీఐ పరిశీలిస్తోందన్నారు. భారతదేశ ఆర్థిక మధ్యవర్తిత్వం, సామర్థ్యం, ప్రభావాన్ని మెరుగుపరచడానికి నియంత్రిత సంస్థలతో కలిసి పనిచేయడానికి తాను ఎదురుచూస్తున్నానని, ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చూసుకోవాలని మల్హోత్రా పేర్కొన్నారు. వృద్ధి లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ధర స్థిరత్వం, ప్రాథమిక లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని కొనసాగిస్తుందన్నారు. మనం ఇప్పుడు ఒక కీలక దశలో ఉన్నామని.. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అస్థిర ప్రపంచ ఆర్థిక వాతావరణాన్ని ఎదుర్కొంటున్నామని.. వృద్ధి సరిహద్దులను మనం అధిగమించాలన్నారు. సవాళ్లను ఎదుర్కోవడానికి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నాలను పెంచాలన్నారు. ఏఐ, ఎంఎల్‌తో సహా కేంద్ర బ్యాంకులు సాంకేతికతను స్వీకరించడం కొనసాగిస్తాయని.. అన్ని నియంత్రిత సంస్థలు తమ, వారి క్లయింట్ల ప్రయోజనం కోసం ఈ టెక్నాలజీరంగంలో పెట్టుబడులు పెడుతారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నవరాత్రులకు ముందే.. అమల్లోకి
# కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులు..!




**న్యూఢిల్లీ:** జీఎస్టీ సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. జీఎస్టీలోని అత్యధిక పన్ను శ్లాబుల తొలగింపునకు ప్రతిపాదించింది. వస్తువులు, సేవల పన్ను విధానాన్ని సవరించాలన్న కేంద్రం ప్రతిపాదనలకు మంత్రుల బృందం ఇటీవలే అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ కొత్త పన్ను రేట్లు నవరాత్రికి ముందే అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తాజా సమాచారం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబర్ 22 నాటికి కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులను అమలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

జీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగించాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను రెండింటి తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటైన మంత్రుల బృందం అనుమతినిచ్చింది. దీంతో 12, 28 శాతం స్లాబులను ఎత్తివేసి కేవలం 5, 18 శాతం స్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఈ స్లాబుల కుదింపుపై వచ్చే నెల అంటే సెప్టెంబర్ 3 నుంచి 4 వరకు రెండు రోజులపాటు జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కాబోతున్నది. ఈ సమావేశం తర్వాత కొత్త రేట్ల అమలుపై నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# పేదల వైద్యానికి భరోసా

## సీఎం సహాయనిధి



**త్రిపురారం, అక్షిత న్యూస్ :**

పేదల వైద్యానికి ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి ఉపయుక్తంగా ఉంటుందని త్రిపురారం మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం త్రిపురారం మండల పరిధిలోని పెద్ద దేవులపల్లి గ్రామానికి చెందిన చందనబోయిన సాయికుమార్ కు 60 వేలు, గుండాల కోటేశుకు 20 వేలు విలువైన చెక్కులు, అదేవిధంగా మాటూరు గ్రామానికి చెందిన ధనావత్ రవీందర్ నాయక్ కి 8500ల విలువ గల చెక్కులను త్రిపురారం మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడిముల్ల బుచ్చిరెడ్డి, వెంకట్రామ్ నాయక్, రతన్, కలకొండ శివ, ఎంపిటిసి అంబటి రాము ఉపసర్పంచ్ రామయ్య యాదవ్ తదితరులు ఈ సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఆపద సమయంలో ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అంబటి సోమన్న ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేస్తే చర్యలు



**సూర్యాపేట టౌన్, ఆగస్టు 25, అక్షిత న్యూస్:**

కొన్ని ప్రభుత్వ శాఖలలో ప్రజావాణి ఫిర్యాదులు ఎక్కువ రోజులుగా పెండింగ్ లో పెట్టినట్లు తెలుస్తోందని, వారం రోజులలో అర్జీలను పరిష్కరించకుండా జాప్యం చేస్తోన్న అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అధికారులు ప్రజావాణి దరఖాస్తుల సమస్యల పరిష్కారం తో పాటు, ప్రభుత్వ పథకాల సక్రమ అమలుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని, తనకు ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. భూములకు సంబంధించి 38 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 11, జిల్లా, ఇతర 47 ఫిర్యాదులు, మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నింటిని పరిశీలించి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించినందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు, డిఆర్డిఓ వి వి.అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

### బాగా చదువుకుని జిల్లా కు మంచి పేరు తేవాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు బాగా చదువుకుని జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లు ఆకాంక్షించారు. సోమవారం కోహన్స్ స్వచ్ఛంద సంస్థ రూ. 12 లక్షలు విలువ చేసే 276 డ్యూయల్ డెస్క్ బెంచీలను చివ్వెంల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, కళాశాలలకు వారు అందజేశారు. అడిగిన వెంటనే టాయిలెట్ అవుట్ లెట్ పైపులైన్ కు సుధాకర్ పివిసి సంస్థ రూ. 2 లక్షలు ఇచ్చేందుకు ముందుకు రావడం సంతోషమన్నారు. తమవంతుగా సహకారాన్ని అందించడంపట్ల కోహన్స్ స్వచ్ఛంద సంస్థకు అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్ప్రెడ్ ఇండియా ఫౌండర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ సి ఓ విద్యా రాణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 7న డా.మనోహర్-డా. సుజాతలకు సన్మానం



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం శ్రీనగర్ కాలనీ ఆర్సీఎం చర్చ్ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ మనోహర్-డా. సుజాత ల దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. డాక్టర్ మనోహర్ 1990లో సుజాత- మనోహర్ నర్సింగ్ హొమ్ స్థాపించి 35 సంవత్సరాల పాటు హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించి డాక్టర్ గా ఎన్నో క్రిటికల్ కేసులను ఛేదించి విశిష్ట సేవలు అందించి ప్రజల మన్నన లను పొందారని ఆయన సేవలను గుర్తించి జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆయనను సన్మానించడం జరుగుతుందని జాషువా సాహిత్య వేదిక కమిటీ బయ్యారపు రవీంద్ర, మీసాల రాంబాబు కొల్లోజు నాగేంద్ర చారి, కొత్తపల్లి మధుసూదన్, భీమ పంగు వెంకటేశ్వర్లు, వేల్పుల మోష, కర్నే శ్రీను, తురక అంజయ్య తదితరులు తెలిపారు.

# పదవీ విరమణ పొందిన శోభన్ బాబుకు ఘన సన్మానం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సేవలందించి ఇటీవల పదవీ విరమణ పొందిన డిపిఆర్ఓ ఉద్యోగి బైరిపాక శోభన్ బాబును సంఘ సభ్యులు బెతాస్త బాప్టిస్ట్ చర్చ్ వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన 40 ఏళ్ల సుదీర్ఘ ప్రభుత్వ ఉద్యోగంలో నిజాయితీగా సేవలందించి పదవి విరమణ పొందడం పదవి విరమణ అనంతరం వారు దేవుని సేవలో సామాజిక సేవలో పాల్గొంటారని వారి శేష జీవితం ఇంకా గొప్పగా సామాజిక సేవలో కొనసాగాలని కోరుకుంటున్నామని సంఘ సభ్యులు కుటుంబ సభ్యులు వారిని చర్చి ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా శోభన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా తన 40 సంవత్సరాల జీవితంలో సేవ భావంతో పనిచేశానని తనకు సహాయ సహకారాలు అందించిన తోటి ఉద్యోగులు పై అధికారుల సహకారం మరువలేనిదని భవిష్యత్తులో కూడా సామాజిక సేవా రంగంలో తాను తన సేవలను కొనసాగిస్తానని తనను అభిమానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మండల పరిధిలో లో తాటిపాముల గ్రామంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఎం పి నిధులతో అంచనా విలువ 20 లక్షల రూపాయలతో నిర్మించ నున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శంకుస్థాపన చేసినారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లను నిర్మించేందుకు ఎటువంటి నిధులను కేటాయిస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సొంత గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ నీలం నుండి మంజూరు చేశారని ఆయన చెప్పారు. గ్రామాలలో రోడ్డు సౌకర్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా తాను సాధన సభ్యునిగా ఎన్నికైన మధ్యకాలం లోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల తో పాటు గ్రామాలకు రహదారి నిర్మాణాలను చేపట్టానాని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ , పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మీడియా ఇన్చార్జి కందుకూరీ లక్ష్మయ్య , తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ , యువజన నాయకులు బాకీ సజన్, ఎర్ర యాదగిరి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

## : డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

## నర్సంపేటలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు షాక్



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:**

దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని, ప్రజలు బీజేపీ పాలనను కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

### నల్లబెల్లి మండలంలో చేరికలు

నల్లబెల్లి మండలంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, రేలకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు పోరిక అనిల్, భూక్యా ప్రభాకర్, వాంకుడోత్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జం భిక్షపతి, ఎల్లబోయిన సంతోష్ తదితరులు బీజేపీలో చేరారు.

అదేవిధంగా, నల్లబెల్లి మండలం, రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాజు ఆధ్వర్యంలో 18 మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఇచ్చిన మోసపూరిత హామీలపై ప్రజలు విసుగు చెందారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నల్లబెల్లి మండల బీజేపీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ తో పాటు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



### నూతన రెస్టారెంట్ ప్రారంభం

ఇదిలా ఉండగా, ఖానాపురం మండల బీజేపీ అధ్యక్షులు రాధారపు అశోక్ గారు ఏర్పాటు చేసిన నూతన వారాహి రెస్టారెంట్ ను డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రారంభించి, అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఝల్లీ మధు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రాజు గారి విందు ఫ్యామిలి రెస్టారెంట్‌ను ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం బోనకల్ క్రాస్ రోడ్ లో రాజు గారి విందు ఫ్యామిలి రెస్టారెంట్ ను 26 వ డివిజన్ కార్పోరేటర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు.విశిష్ట అతిథులు 39 వ డివిజన్ కార్పొరేటర్ మాడూరి ప్రసాద్ ఒకటవ పట్టణం సీఐ తాటిపాముల కరుణాకర్ లు మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన క్వాలిటీ బిర్యాని అందించి వారి మనలను పొందాలని సూచించారు.అనంతరం రెస్టారెంట్ యజమాని నాగరాజు మాట్లాడుతూ నగరం లో ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్ నందు రుచికరమైన వెజ్ -నాన్ వెజ్ బిర్యానీ నాన్ వెజ్ స్టాటర్స్ పట్టణ పుర ప్రజలకు క్వాలిటీ తో అందరికి సరసమైన రేట్లతో అందుబాటులోకి తీసుకొచ్చామని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మదూరి సైదారావు పాలకుర్తి నాగేశ్వరరావు బొమ్మిశెట్టి రమేష్ జీవీవీఎల్ నరసింహారావు తిరుమలశెట్టి జయప్రకాష్ బిజెపి ఒకటవ టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ ప్రధాన కార్యదర్శి పాలేపు రాము బండ్ల రిగాన్ ఊరుకొండ ఖాదర్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# గీతంలో మెగా రక్తదాన శిబిరం



## బ్రహ్మకుమారిస్ భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ 160 మంది రక్తదానం



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**

బ్రహ్మకుమారీల మాజీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రాజయోగిని దాది ప్రకాశమణిజీ 18వ పుణ్యతిథిని సార్వత్రిక సోదర దినోత్సవం (యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే)గా జరుపుకుంటారు.భారతదేశం, నేపాల్ లలో లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించి,గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాలని బ్రహ్మకుమారీస్ సంకల్పించారు.ఇందులో భాగంగా,హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం (25-8-2025న) మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.బ్రహ్మకుమారీలు (చందానగర్ శాఖ),సోషల్ సర్వీస్ వింగ్ (ఆర్ఈఆర్ఎఫ్),భారతీయ రెడ్ క్రాస్ సొసైటీల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజ హితం కోరుతూ చేసే నిస్వార్థ చర్యగా వారు అభివర్ణించారు. ప్రాణాలను కాపాడడంలో,సమాజంలో కరుణ, బాధ్యతాయుత స్ఫూర్తిని పెంపొందించడంలో స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే

ఈ కార్యక్రమంలో దాదాపు 160 మంది స్వచ్ఛంద సేవకులు (గీతం విద్యార్థులు) రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు.రక్తదాతలకు బ్రహ్మకుమారీలు ప్రశంసా పత్రాలను,రిఫ్రెష్‌మెంట్లను అందజేశారు.ఈ శిబిరంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్స్,రెడ్ క్రాస్ వైద్యులు చురుకుగా పాల్గొని, రక్తదానం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు.వైద్య నిపుణుల ప్రకారం,ఒక యూనిట్ రక్తం ముగ్గురి నుంచి నలుగురి ప్రాణాలను కాపాడుతుందని, ఒకటి రెండు రోజులలో శరీరం కొత్త రక్తాన్ని నింపుకుని దాతలను తాజాగా,ఆరోగ్యంగా ఉంచుతుందన్నారు. రక్తదానం ఇనుము స్థాయిలను నియంత్రిం చడంలో సాయపడుతు ందని,గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని తెలిపారు. రక్తదానానికి ముందు ఉచిత ఆరోగ్య పరీక్షలు (రక్తపోటు, హిమోగ్లోబిన్ వంటివి) ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో సాయపడతాయన్నారు. అంతేగాక ,దాతలు అంతర్గత శాంతి,సంతృప్తి,ఆనందాన్ని అనుభవిస్తారని నిపుణులు పేర్కొన్నారు.

# సత్యాగ్రహ దీక్షకు బయలుదేరిన బీసీ నాయకులు



**అక్షిత న్యూస్ (మునగాల)**

సోమవారం నాడు హైదరాబాదులోనే ఇందిరా పార్కులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించే సత్యాగ్రహ దీక్షకు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు సత్యాగ్రహ దీక్షకు వెళ్లారు ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బీసీ ఈ బీసీ విద్యార్థులకు ఫీజు రియం బర్స్మెంట్ నిధుల కొరకు ఎస్సీ ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా కేంద్రంలో సబ్ ప్లాన్ కేటాయించాలని బీసీలకు అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు వేట శివాజీ బత్తుల కిరణ్ గంటపంగు బుచ్చయ్య సతీష్ నవీన్ పరశురాం నాగరాజు మహేష్ తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు

# అంతర్ రాష్ట్రస్థాయి టైకూన్ లో కార్నర్ స్టోన్ విద్యార్థుల జయకేతనం



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్లోని కాకినాడలో జరిగిన సీబీఎస్ఈ క్లస్టర్ సౌత్ జోన్ స్టేట్ లెవెల్ టైకూన్ లో చిల్లేపల్లి సిటీ సెంట్రల్ అనుబంధ కార్నర్ స్టోన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు మైరా కుల్సుం ఏడవ తరగతి, జునేరా కుల్సుం ఆరవ తరగతి విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించి,సెప్టెంబర్ మూడు, నుంచి ఏడో తారీఖు వరకు ఉత్తరప్రదేశ్ లోని ఇతావాలో జరిగే నేషనల్ టైకున్ పోటీలలో అర్హత సాధించి, పాల్గొననున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి సోలమన్ రాజు తెలిపారు. ప్రతిష్టాత్మకమైనజి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం,అధ్యాపక బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

# యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రహత్ ఖానం, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఆధ్వర్యంలో పోలీసు శాఖ వారు నిర్వహించారు.ర్యాగింగ్ నిరోధక చట్టం, మరియు ఫోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. రహత్ ఖానమ్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని, స్నేహభావం, సత్సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు. అంతే కాకుండా ఫోక్సో చట్టం గురించి తెలియజేసి, ప్రతి విద్యార్థి అవగాహనతో కూడిన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పోస్టర్లు, కరపత్రాల పంపిణీ ద్వారా వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణీతీ చోప్రా



ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా – పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

## 41 ఏళ్ల క్రియేటివ్ ప్రయాణానికి ముగింపు

### అదే చివరి చిత్రం అని ప్రకటన

భారత సినిమా పరిశ్రమలో విలక్షణమైన హాస్యాన్ని, సున్నితమైన కథనాలను తెరపై ఆవిష్కరించిన ప్రఖ్యాత దర్శకుడు ప్రియదర్శన్ తన డైరెక్షన్ కెరీర్‌కు వీడ్కోలు పలకనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. 41 ఏళ్ల సినిమాటిక్ ప్రయాణం తర్వాత తన 100వ చిత్రంతో దర్శకత్వం నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్టు తెలిపారు. మలయాళంలో రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ప్రియదర్శన్, హిందీ



సినిమాలలో 'హేరా ఫేరీ', 'భూల్ భులయ్యా', 'హంగామా' వంటి అద్భుత హాస్య చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా ఎదిగారు. తెలుగులోనూ అక్కినేని నాగార్జునతో 'నిర్ణయం', నందమూరి బాలకృష్ణతో 'గాండీవం' చిత్రాలు తెరకెక్కించారు.

ప్రస్తుతం అక్షయ్ కుమార్, పరేష్ రావల్, సంజయ్ దత్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న 'హేరా ఫేరీ 3' సినిమాను ప్రియదర్శన్ డైరెక్ట్ చేస్తున్నారు. అలాగే, అక్షయ్ కుమార్‌తో కలిసి ఆయన 'ఒప్పం' హిందీ రీమేక్ 'హైవాన్' తెరకెక్కిస్తున్నారు. ఈ రెండు సినిమాల తర్వాత, తన 100వ సినిమాగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌తో కలిసి ఒక చిత్రం చేయనున్నట్టు చెప్పారు."మొదటి సినిమా నుంచి ఇప్పటివరకు 41 ఏళ్లు గడిచిపోయాయి. డైరెక్షన్ పరంగా నేను పూర్తిగా అలసిపోయాను. నా 100వ సినిమాతో ఈ ప్రయాణానికి ముగింపు పలికే సమయం వచ్చింది" అని ప్రియదర్శన్ ప్రకటించారు.

## షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిక్

కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.

టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.





## పరదాలో తప్పులు వెదకడం సరికాదు

### నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకు చోటు

### ప్రశంసలు కురిపించిన సినీ, రాజకీయ ప్రముఖులు

### మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని పవన్ ఆకాంక్ష



భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు- దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు- పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటు-డు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు- సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

## కేజీఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యశ్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

## చేసింది 8 సినిమాలు.. రెండే బ్లాక్ బస్టర్స్



సినీరంగంలో ఎన్నో సంవత్సరాలుగా రాణిస్తున్న చాలా మంది హీరోయిన్లు ఇప్పటికీ సరైన సక్సెస్ అందుకోలేకపోయారు. వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేసినప్పటికీ బ్రేక్ రాని ముద్దుగుమ్మలు ఉన్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం ప్రత్యేకం. వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయి. కానీ ఒక్క హిట్టు మాత్రమే అందుకుంది.

చాలా కాలంగా సినీరంగంలో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు 8 సినిమాల్లో నటించింది. కానీ అందులో ఒక్కటి మాత్రమే హిట్టయ్యింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. తనే హీరోయిన్ నిధి అగర్వాల్. 2017లో మున్నా మైఖేల్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2018లో సవ్యసాచి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీ అంతగా ఆకట్టుకోలేకపోయింది. అయినప్పటికీ ఈ బ్యూటీకి వరుస అవకాశాలు వచ్చాయి. తెలుగులో మిస్టర్ మజ్ను, హీరో వంటి చిత్రాల్లో నటించింది. తెలుగుతోపాటు తమిళంలోనూ పలు అవకాశాలు అందుకుంది. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మాత్రమే బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్టు అయ్యింది. ఈ మూవీతో ఏకైక విజయాన్ని అందుకుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు ప్రభాస్ సరసన రాజా సాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాతో సరైన బ్రేక్ కోసం చూస్తుంది. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా మూవీ రాజా సాబ్ ఈ ఏడాదిలో విడుదల కానుంది. ఈ సినిమాతోపాటు నిధికి తెలుగు, తమిళం భాషలలో మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## రామాచారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఎల్సోజు రామాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్ర పటానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పూలమాలవేసి నివాళు లర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరీ జనార్ధన్ , ఎల్సోజు భాస్కర్, ఎల్సోజు నాని శ్రీనివాస్, అను ఎలక్ట్రానిక్స్ మురళి, మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు టీక్య నాయక్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే కిర్బీ పరిశ్రమ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**




పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు అన్నారు.పటాన్‌చెరు ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం యాజమాన్యం వేతనాలు పెంచాలని పరిశ్రమ ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు.ధర్నాను ఉద్దేశించి రాములు మాట్లాడుతూ గత 13 "సం" గా ప్రభుత్వాలు కనీస వేతనాల జీవోలను సవరించకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు,విద్య,వైద్యం ఖర్చులు రోజురోజుకు విపరీతంగా పెరిగి పరిశ్రమలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో అవస్థలు పడుతు కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు.జీవోలతో సంబందం లేకుండా పనిచేయించుకుంటున్న యాజమాన్యాలు తక్షణమే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పారిశ్రామిక ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తున్నామని,కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఈనెల 29వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శాండ్విక్ పర్మినెంట్ యూనియన్ పి.పాండురంగ రెడ్డి, ఎమ్.మనోహర్,వీరారావు, సదాశివ రెడ్డి,సత్తిబాబు కాంట్రాక్టు యూనియన్ విష్ణు,గంగాధర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం

**నాగారం అక్షిత న్యూస్ :-**



రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటి పిలుపుమేరకు సోమవారం మండల తహశీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కన్నెబోయిన లింగయ్య మాట్లాడుతూ మండల రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు అంటే ఐదు(5) నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్ల కమిషన్ ప్రభుత్వం త్వరగా విడుదల చేయాలని తెలిపారు. నాగారం మండల పరిధిలో 16 రేషన్ షాపులు కలవు, ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల డీలర్లు ఏప్రిల్ మే, జూన్, జూలై, ఆగస్టు నెలవారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత 2025 జూన్, జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదని తెలిపారు. ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అప్పుల పాలవుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలు జమ అయ్యేవిధంగా చూడాలని తెలిపారు. రేషన్ డీలర్లు పంపిణీ చేస్తున్న బియ్యానికి క్వింటా ఒక్కంటికి రూ. 300 రూపాయల చొప్పున ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కమిషన్ ఒకేసారి పాత పద్ధతిలో డీలర్ల ఖాతాలో జమ చేయాలని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రేషన్ డీలర్ కు గౌరవేతనం రూ. 5000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షురాలు ఎర్ర పుష్పాంజలి, ప్రధాన కార్యదర్శి గుండగాని వినిత, మాజీ ప్రధాన కార్యదర్శి విశాఖ శైలజ వెంకట్ రెడ్డి, గద్దల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో సతీష్ యాదవ్‌కు గిడుగు రామ్మూర్తి అవార్డు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

విజయవాడలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక తెలంగాణకు చెందిన సతీష్ యాదవ్‌కు గిడుగు రామ్మూర్తి అవార్డు ప్రధానం చేశారు.సంస్థ పిలుపు మేరకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిన సతీష్ యాదవ్ గారు ప్రయాణంలో ఆలస్యం కావడంతో కార్యక్రమానికి కొంచెం ఆలస్యంగా చేరుకున్నారు. అయినప్పటికీ నిర్వాహకులు ఘనంగా ఆహ్వానించి, ఇప్పటికే ప్రకటించిన గిడుగు రామ్మూర్తి అవార్డును సతీష్ యాదవ్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ డాక్టర్ యు.వి. రత్నం, డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ ధనాసి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులు మాట్లాడుతూ, "తెలంగాణ నుండి ముఖ్య అతిథిగా ఆహ్వానించినప్పటికీ సతీష్ యాదవ్ గారు ఆలస్యంగా రావడం జరిగింది. అయినా ఆయనకు గిడుగు రామ్మూర్తి అవార్డును అందించడం మా అదృష్టం" అని తెలిపారు. అలాగే, ఇటీవలే డాక్టర్ బిరుదు పొందిన సతీష్ యాదవ్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ, "కార్యక్రమానికి ఆలస్యంగా రావడం పట్ల చింతిస్తున్నాను. అయినప్పటికీ గౌరవప్రదంగా అవార్డును అందించిన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అన్నారు. యువి రత్నం, మురళీకృష్ణ, ధనాసి ఉషారాణి గార్లకు విడివిడిగా ధన్యవాదాలు తెలిపారు.

# టెక్స్టైల్ పార్క్ నుండి బస్ సర్వీస్ ప్రారంభం

**కలెక్టర్‌తో కలసి ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి**

**వరంగల్, అక్షిత బ్యూరో:**






సోమవారం కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి వరంగల్ బస్టాండ్, వరంగల్ బస్టాండ్ నుండి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వరకు ఆర్టీసీ బస్సు సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయా ఊకల్,హవేలీ, కోనేమాకుల,ధర్మారం,జాన్ పీర్, వరంగల్ బస్టాండ్ మీదుగా వెళ్తుందని అన్నారు. టెక్స్టైల్ పార్క్లో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందితో పాటు సమీప గ్రామ ప్రజలకు బస్ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ఉచిత బస్సు సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడితేనే పరిశ్రమల అభివృద్ధి వేగవంతమవుతుంది" అన్నారు. ఇండస్ట్రీ విజయవంతం కావా లంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కేవలం పరిశ్రమల స్థాపనతో మాత్రమే కాదని, కార్మికుల సంక్షేమంతో కూడిన అభివృద్ధి కావాలని, కార్మికులు ముఖ్యంగా మహిళల ఇబ్బందులు కలుగకుండా, సమయానికి తమ ఉద్యోగ స్థానాలకు చేరుకునేందుకు సరైన రవాణా సౌకర్యం ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిజిఐడిసి జోనల్ మేనేజర్ అజ్మీరా స్వామి నాయక్, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## "విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడ్తే ఊరుకోం ఏబీవీపీ హెచ్చరిక"

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**




ఏబీవీపీ వనపర్తి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ "రాష్ట్రంలో విద్యారంగం చాలా దారుణ స్థితికి చేరింది. పేద పిల్లలకు వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు ప్రభుత్వం సమయానికి విడుదల చేయకపోవడంతో, వేలాది మంది విద్యార్థులు విద్య మధ్యలోనే ఆగిపోయే పరిస్థితులు వస్తున్నాయి. ప్రైవేట్ కాలేజీలు రీయింబర్స్మెంట్ డబ్బులు రాకపోవడంతో స్టూడెంట్స్ దగ్గర బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అంతే కాదు, చదువు పూర్తయ్యాక పై చదువులకి లేదా ఉద్యోగాలకి వెళ్లాలంటే కావలసిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను మోసం చేస్తున్నాయి. ఇది వారి భవిష్యత్తుతో నేరుగా ఆటలాడటమే.

అదే కాకుండా, రాష్ట్రంలో ఉన్న గురుకుల హాస్టల్స్‌లో ప్రతిరోజూ ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయి. చిన్న చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. హాస్టల్స్‌కి పక్కా బిల్డింగులు లేక, కూలిపోతున్న షెడ్లలో విద్యార్థులు ఉంటున్నారు. హాస్టల్లో నీరు, భోజనం, కరెంట్ సదుపాయాలు సరిగా లేవు. చాలా చోట్ల బెడ్స్ లేక నేలమీదే పడుకోవలసి వస్తుంది.ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, ఉన్నత విద్యలో సీట్లు, సదుపాయాలు లేక విద్యార్థులు తమ కలలను వదిలిపెడుతున్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో వసతి గృహాలు, లైబ్రరీలు, ల్యాబ్‌లు అన్నీ పాడైపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నికల టైంలో 'విద్యారంగం మార్చేస్తాం' అంటూ గొప్ప గొప్ప మాటలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం విద్యారంగం గురించి పట్టించుకోవడంలేదు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ఆయన సమస్యలను గాలికొట్టేస్తున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలి, హాస్టల్స్‌కి పక్కా భవనాలు, సదుపాయాలు కల్పించాలి, గురుకులాల్లో భద్రతా చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల ఖాళీలు నింపాలి. విద్యార్థుల భవిష్యత్తు గురించి చింతించాలి.లేదంటే విద్యార్థులను ఒకటి చేసి రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం. ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే విద్యార్థి ఉద్యమం ఆగదు" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జ్ఞానేశ్వర్, కార్తీక్, అనిల్, నందు, సంతోష్, సురేష్, జగదీష్, మరియు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం మండల్ కమిషన్ అన్ని సిఫార్సులు అమలు చేయాలి

**కుందేళ్ల అర్జున్ యాదవ్**

**వనపర్తి అక్షిత ప్రతినిధి :**




వనపర్తి నియోజకవర్గం మాజీ అభ్యర్థి కుందేళ్ల అర్జున్ యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో బీపీ మండల్ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్జున్ యాదవ్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లకు పునాదులు వేసిన మహానుభావుడు బీపీ మండల్ అని, ఆయన సిఫార్సుల వల్లే కేంద్ర ప్రభుత్వంలో విద్యా ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు లభించాయని గుర్తు చేశారు. మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఒక్క సిఫార్సే అమలు చేసిందని, మిగతా సిఫార్సులు అమలు అయినప్పుడే దేశంలో బీసీలకు నిజమైన సామాజిక న్యాయం లభిస్తుందని అన్నారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం తక్షణమే మిగతా సిఫార్సులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలు ఎన్నికల్లో బీసీలను పావులుగా వాడుకుంటూ మోసం చేస్తున్నాయని, బీసీల పట్ల చిత్తశుద్ధి ఎటువంటి పార్టీకి లేదని విమర్శించారు. కపట ప్రేమతో మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఫైర్ అయ్యారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్య వేదిక దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ గైనికాడి రాములు యాదవ్, పసుల సత్యనారాయణ యాదవ్, గంధం నాగరాజు, బహుజన ఉద్యమకారులు రామకృష్ణ, బీచుపల్లి, కురుమన్న, శ్రీకాంత్, మండగిరి మహేష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం పెద్దమందడి రోడ్డు అధ్వానం

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**




పెద్దమందడి మండలంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య నాయకత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.వనపర్తి నుండి పెద్దమందడి మండల కేంద్రానికి వచ్చే ప్రధాన బీటీ రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మణిగిల్లా జగత్‌పల్లి మీదుగా వచ్చే ఈ దారిలో 20 నిమిషాల ప్రయాణం, గోతులు, దుమ్ము కారణంగా గంటన్నర సమయం పడుతోందని, ఎన్నిసార్లు పత్రికల్లో, విలేకరులు రాసినా ఇప్పటివరకు కార్యాచరణ జరగలేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ రహదారిని ఉపయోగించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.తక్షణమే రహదారి నిర్మాణాన్ని మంజూరు చేయాలని, వృద్ధులకు వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు మరింత తీవ్రంగా ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మండల ఇన్‌చార్జి శ్రీశైలం, మండల ప్రబారి బచ్చు రాము, జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తకాపు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు పాల్గొన్నారు. అలాగే జిల్లా కార్యదర్శి కె. తిరుపతయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ, మండల ప్రధాన కార్యదర్శి సుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్నగుంట రాములు, వెంకటేష్, బాలరాజు, యువమోర్చా మండల అధ్యక్షుడు రుక్మారెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, స్వాతి రెడ్డి, విట్టల్ రెడ్డి,

అశోక్, సుక్క శివకుమార్, కిషన్ నాయక్, శంకర్ గౌడ్, రమేష్ గౌడ్, కావలి ఆంజనేయులు, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండపైన శివాలయంలో శివపార్వతుల జోడు సేవలి

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య సన్నిధిలో జరిగిన నిత్య పూజలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కొండపైన అనుబంధాల యమైన పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి శివాలయంలో స్వామివారికి నిత్య ఆరాధన పూజల అనంతరం రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన సోమవారం ప్రత్యేకంగా అభిషేకం అర్చన రుద్ర హెూమం వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. సోమవారం సాయంత్రం శివపార్వతులకు జోడు సేవను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు టి నరసింహమూర్తి, ఇంచార్జ్ కేవెల్ చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ జాగటి ముత్తయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**



కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్ల పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాగటి ముత్తయ్య మరణించిన విషయం తెలుసు కొని సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ అడిశర్ల పల్లి గ్రామానికి చేరుకొని భాస్కర్ స్వగృహంలో జాగటి ముత్తయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళుల ర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఎకుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,మాజీ సర్పంచ్ శ్రీరాములు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలి

**ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి**




**కోదాడ అక్షిత ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి, శ్రీధర్ పేర్కొన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత సన్నే శశికుమార్ దంపతుల సహకారంతో 500 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణం దెబ్బతింటుందని ప్రతి ఒక్కరు పర్యావరణానికి హాని కలిగించని మట్టి విగ్రహాలను పట్టణ ప్రజలు పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణా రాజశేఖర్, రంగారావు, వెంపటి ప్రసాద్, భార్గవి తదితర పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

**కిట్స్ కళాశాల చైర్మన్ డా.నీలా సత్యనారాయణ**

**కోదాడ అక్షిత ప్రతినిధి**









విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అదేవిధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు.కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ. ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు.

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థినులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ మాట్లాడుతూ, కళాశాలలోని వసతులనువినియోగించుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలన్నారు. కళాశాలలో చదువులతోపాటు కరికులం, కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపకులతో పాటు తో పాటు ల్యాబ్లు, డిజిటల్ లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు రమేష్,నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, ఎజాజ్ అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థినులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# జనహిత పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**వరంగల్,అక్షిత బ్యూరో:**

ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో సోమవారం జరుగుతున్న రెండో విడత జనహిత పాదయాత్రలో రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి పూలమాలతో స్వాగతం పలికారు.

# మొక్కలతోనే భవిత

**అమ్మ పేరిట మొక్క**

**ఉద్యమంలా చెట్లు నాటడం**

**ప్రధానోపాధ్యాయులు పగిడిపాటి నర్సింహ**





**గుండ్లపల్లి, అక్షిత న్యూస్ :**

మొక్కలతోనే భవిత సాధ్యమని ప్రధానోపాధ్యాయులు పగిడిపాటి నర్సింహ అన్నారు. సోమవారం గుండ్లపల్లి మండలం కామేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. “ఏక్ పేడ్ మా కే నామ్” అనగా అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటడం అనే పిలుపు మేరకు ఉన్నత పాఠశాల గుండ్లపల్లి మండలం కామేపల్లివిద్యార్థులు స్పందించారు. విద్యార్థులు వారు తల్లి పేరుపై మొక్కలను ఉత్సాహంగా నాటారు. ఈకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ సంస్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు అన్ని పాఠశాలల్లో ఈ ఉద్యమం కొనసాగుతుంది.పిల్లలు తమ తల్లితో నాటిన చెట్టు ఫోటోను ఉపాధ్యాయులు వెబ్ సైట్ లో అప్లోడ్ చేసి వివరాలు నమోదు చేయడం ద్వారా సర్టిఫికెట్ లు జెనరేట్ అయ్యాయి.చెట్లు నాటడం ఒక ఉద్యమంలా కొనసాగడం పట్ల పాఠశాలప్రధానోపాధ్యాయులు పగిడిపాటి నర్సింహ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, లక్ష్మయ్య, మోహన్ బాబు, వడ్డేపల్లి వెంకటేశ్, కవిత, స్వప్న, కేదారేశ్వరాచారి పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**క్రీడల్లో అద్భుత ప్రతిభతో ఉన్నత స్థాయికి చేరాలి**

**బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మిర్యాలగూడ మండలస్థాయి క్రీడ పోటీలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సోమవారం ప్రారంభించారు. అండర్ 14, ,17బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని కోరారు. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీడిలను కోరారు. కార్యక్రమంలో ఎంఇఓ లావూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవినాయక్ పీడీలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రత్నం, మనోహరి, ఇందిర తదితరులు పాల్గొన్నారు

# 15 సంవత్సరాలుగా ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నా అభివృద్ధి లేదు

**వనపర్తి 11వ వార్డు సమస్యలు దయానంద్ ముదిరాజ్ దృష్టికి**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**



వనపర్తి పట్టణంలోని 11వ వార్డు కాలనీలో 15 సంవత్సరాలుగా నివసిస్తున్న ప్రజలు ఇంకా అభివృద్ధి సౌకర్యాలను అందుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను నేడు కాలనీ సభ్యులు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ దృష్టికి తీసుకువచ్చారు.కాలనీలో పర్యటించిన దయా నంద్ ముదిరాజ్, ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు. స్థానికులు మాట్లాడుతూ, “15 సంవత్సరాలుగా ఇళ్లలో నివసిస్తున్నా ఇప్పటి వరకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు లేకపోవడం వల్ల మాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయి. అభివృద్ధి కోసం మా సమస్యలను అధికారులకు తెలియజేస్తే, ఇక్కడే ఇళ్లు ఎందుకు కట్టుకున్నారని మమ్మల్ని తిరిగి ప్రశ్నిస్తున్నారు” అని ఆవేదన వ్యక్తం చేశారు.

మున్సిపల్ అధికారులతో ఈ సమస్యపై చర్చించిన దయానంద్ ముదిరాజ్‌కు, “చుట్టూ ప్రైవేట్ ప్లాట్లు ఉండటం వల్ల యజమానులు అడ్డుపడుతున్నారు. అందువల్ల సమస్య పరిష్కారం కష్టంగా మారుతోంది” అని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ, “సగటు మనిషి జీవించడానికి ఇల్లు, డ్రైనేజీ, కనీస రోడ్లు, మంచినీరు అనేవి అత్యవసరం. ఇవి కలిగితే ప్రజలకు నాయకుల వద్ద నుంచి కోరుకునేది ఏమీలేదు. కానీ వాస్తవానికి పరిస్థితి భిన్నంగా ఉంది” అన్నారు.

అలాగే, “కొన్ని కాలనీలలో కొత్త సీసీ రోడ్లు వేస్తున్నప్పటికీ, కనీస సదుపాయాలు లేని కాలనీలను విస్మరిస్తున్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి. కొంతమంది అధికారుల దురుసు మాటల వల్ల ప్రజలు ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను తీవ్రంగా విమర్శించాల్సిన పరిస్థితి వస్తోంది” అని దయానంద్ ముదిరాజ్ తెలిపారు.

# అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలు తొలగించాలి

**బిజెపి మండల అధ్యక్షులు**

**మేడబోయిన శ్రీనివాస్**

**నార్కట్ పల్లి అక్షిత ప్రతినిధి,ఆగస్టు 25:-**



పట్టణ కేంద్రంలో కూరగాయల అంగడి స్థలం లో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎంపీడీవో ఉమేష్ కు సోమవారం రోజున కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని కూరగాయలు అంగడి స్థలంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించాలని పలుమార్లు అధికారము కలిసి కోరగా ఇటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా హనుమాన్ దేవాలయం ఎదురుగా ఉన్న చికెన్ సెంటర్లు మోసివేయాలని కోరిన స్పందన లేదని, చికెన్ సెంటర్ నుంచి వచ్చే దుర్వాసన వలన భక్తులు ఇబ్బందులు పడుతున్న, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నోముల నాగరాజు, పాల్వాయి భాస్కరరావు, బేక్కంటి గణేష్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు ఏర్పుల పరమేష్, నాయకులు వద్దే గోని రామలింగం, మేడ బోయిన శేఖర్, లింగాల నవీన్ పాల్గొన్నారు.

# జకాత్ చారిటబుల్ ట్రస్ట్ గియాస్‌ఉద్దీన్ బాబుఖాన్ మృతి

**బాబు ఖాన్ మృతి ముస్లిం సమాజానికి తీరని లోటు**

**: ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకులు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



జనాబ్ గియాస్‌ఉద్దీన్ బాబుఖాన్ ఇక మన మధ్య లేరు. ఆగస్టు 25న ఆయన ఏఐజీ హాస్పిటల్ గచ్చిబౌలీలో తన చివరి శ్వాస విడిచారు. అబ్దుల్ కరీమ్ బాబుఖాన్ కుమారుడు బషీర్‌ఉద్దీన్ బాబుఖాన్ సోదరుడు జనాబ్ గియాస్‌ఉద్దీన్ బాబుఖాన్ ఒక గొప్ప సంస్కర్త గా ప్రసిద్ధి పొందారు. ఆయన హైద్రాబాద్ జకాత్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ బాబుఖాన్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడిగా వ్యవహరించి కేవలం హైదరాబాద్‌లోనే కాదు భారతదేశమంతటా ఒక విద్యా మరియు సామాజిక విప్లవాన్ని తీసుకువచ్చారు.ఆయన వేలాది పేద విద్యార్థులు ప్రతిభావంతులు ఉన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించి ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కల్పించారు. తన 32 ఏళ్ల దాతృత్వ సేవల్లో ఆయన లక్షలాది పేదలకు ఆర్థిక సహాయం చేశారు.కెస్రా చెరూకుపల్లి బొద్దు పల్లె యువత బిడ్డల పునరావాస కేంద్రాలు వంటి గ్రామాలలో అనేక పాఠశాలలు హాస్టళ్లను ప్రారంభించారు.ఆయన సహాయంతో అనేక పేద పిల్లలు డాక్టర్లు ఇంజనీర్లు అయ్యారు.ఆయన ప్రారంభించిన ఐడియల్ సిస్టర్స్ రెసిడెన్షియల్ స్కూల్ బహదూర్‌పురా హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ షేఖ్‌పేట నేడు తెలంగాణ ప్రభుత్వ విద్యా చరిత్రలో ఒక ప్రధాన అధ్యాయం అయ్యాయి.విద్యా మరియు సామాజిక రంగాల్లో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని ఖమ్మం జిల్లాకు చెందిన ముస్లిం మైనార్టీ సోదరులు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా జకాత్ కోఆర్డినేటర్ అబ్దుల్ మాలిక్ బిజెపి జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిం ఆ నంబర్తో ఈ ముస్లిం సమాజానికి తీరని లోటు అని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# కానిస్టేబుల్ స్వామికి సిపిఐ నాయకుల సన్మానం

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణ పెద్ద చెరువులో ఇటీవల దూకి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఓ మహిళ ప్రాణాలను కాపాడిన చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ తాండ్ర స్వామి ని సోమవారం చేర్యాల పోలీస్ స్టేషన్ లో సిపిఐ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఓ వివాహిత మహిళ కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై ఈనెల 19న చేర్యాల పెద్ద చెరువులోకి దూకి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలో చెరువులో మునిగిపోతుండగా అటువైపు వాకింగ్ చేస్తూ వెళ్తున్న కానిస్టేబుల్ స్వామి వెంటనే చెరువులోకి దూకి మహిళ ప్రాణాలను కాపాడిన దేవుడు పోలీస్ స్వామి అని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో స్వామిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్ఐ వేముల నవీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కార్యవర్గ సభ్యులు గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, కర్రే నర్సిరెడ్డి, గూడెపు పెంటయ్య, శ్రీరాం మహేష్,కాంగ్రెస్ పట్టణ నాయకుడు బండి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి గో బ్యాక్ మూమెంట్ మా మద్దతు

**మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్**

**చండూరు, అక్షిత న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలో మార్వాడి గుజరాతుల ఆగడాల మితిమీరిపోయాయి తెలంగాణ ప్రజల్ని బెదిరించి కొట్టే స్థాయిలో ఉన్నారని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కురుపాటి సుదర్శన్ తీవ్రంగా తప్పుపట్టారు. చండూరు మండల కేంద్రంలోని స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గుజరాత్ గో బ్యాక్ మూమెంట్ చేపట్టాలని తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు ఎస్సీ కార్పొరేషన్ తెలంగాణ తొలి చైర్మన్ పిడమర్తి రవి చేపట్టిన ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉందని తెలిపారు. అతి తొందరలోనే రాష్ట్ర మూమెంట్ నాయకులను కలిసి జిల్లా మండల నియోజకవర్గస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మార్వాడి గో బ్యాక్ మూమెంట్ క్రియాశీలక పాత్ర పోషిస్తామని ఆయన తెలిపారు.

# రైతులకు సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**నార్కట్ పల్లి,అక్షిత ప్రతినిధి, ఆగస్టు 25:**



రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలంఅయయని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల వ్యవసాయ అధికారి గౌతమ్ కి సోమవారం రోజున వినతి పత్రం ఇచ్చి ఆఫీస్ ముందు రైతులతో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చలగాటమాడొద్దని

వ్యవసాయ శాఖ మంత్రి రైతన్నలను నిర్లక్ష్యం చేయొద్దనని తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రా రైతాంగానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని దీనివల్ల రాష్ట్రంలో రైతాంగం రోడ్లమీదకి వచ్చి క్యూ లైన్ లో నిలబడి తీవ్రమైన ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని అనేకమంది అస్వస్థత గురై గాయాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పెట్టుబడిదారులకు ఊడిగం చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కోసం లైన్ కట్టేది రైతులే కాదు వాళ్ళు పనికిరాని వాళ్ళు, రోడ్లమీద తిరిగేవాళ్లు అని నీశిగ్గు గా మాట్లాడుతూ రైతన్నలను అపాస్యం చేసాడని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్,ఆమనగంటి ఐలయ్య,దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్, నన్నేసాబ్, దండు శంకర్,మిరియాల రాములు లింగస్వామి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు బంద్ చేయాలి

**సుందర్ నగర్‌ను సంస్కరించాలి**

**సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ యువత మత్తుకు బానిస కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని బెల్టు షాపులు బంద్ చేయించాలని సామాజిక కార్యకర్తలు ఆకారపు సైదులు, పెరుమాళ్ల కుమారి అన్నారు. సోమవారం సైదులు ఇంట్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సుందర్ నగర్ జనాభా 2500కాగా 23 బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని వారన్నారు. 100 మందికి ఒక షాపుల ఉందన్నారు. యువకులు పగలు రేయి మద్యం, గంజాయితో జోగుతున్నారని జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యక్రమాలు, మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడం, అరాచకాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మద్యం మత్తులో హంగామా చేస్తున్నారని, బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సుందర్ నగర్ పరిస్థితి ఆందోళన కరంగా ఉందని, బెల్టు షాపులు, గంజాయి నిర్మూలించాలన్నారు. సుందర్ నగర్ ను సంస్కరించాలని వారు కోరారు. సమావేశంలోసుందర్ నగర్ వాసులు బి. వెంకటయ్య, బి.నర్సింహ, నీలకంఠంనాయక్, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**హామీలు నెరవేర్చాలని డిమాండ్**

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతోంది. ఈరోజు నెక్కొండలో ఫోరం మండల అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి లేఖలు రాసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు పలు హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని సంపత్ రెడ్డి ఆరోపించారు. గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా తమను పట్టించుకోలేదని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా తమ సమస్యలను పరిష్కరించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తమ డిమాండ్లను తెలియజేస్తూ రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు రాస్తున్నామని సంపత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా, వర్ధన్నపేటలో జరిగే కార్యక్రమానికి వస్తున్న మీనాక్షి నటరాజన్ను కలిసి వినతిపత్రం సమర్పించేందుకు తమ బృందం బయలుదేరిందని ఆయన తెలిపారు. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి: ప్రతి ఉద్యమకారుడిని గుర్తించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలి. జార్ఖండ్ తరహాలో నెలకు రూ. 25,000 పింఛను కల్పించాలి. రూ. 10 వేల కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలి. ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఉద్యమకారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఆర్ఆర్‌బీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు జలగం రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, మరియు ధోనికి రవి, యాదగిరి, పరకాల బిక్షపతి, కత్తుల సదానందం, కోమల్ రెడ్డి, కోరుకొండ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని తహశీల్దార్ కి వినతి.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



తమ సమస్యలు పరిష్కరించాలని నడిగూడెం మండల రేషన్ డీలర్లు సోమవారం తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి తహశీ ల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఐదు నెలలుగా డీలర్లకు చెల్లించే కమిషన్ చెల్లించడం లేదని, పెండింగ్ లో ఉన్న తమ సమస్యలు పరిష్కారంతోపాటు కమిషన్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అశ్వతి తిరునాల్ గౌరి లక్ష్మీ బాయి చిలుకూరు బాలాజీ సందర్శన

**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**



తిరువనంతపురం రాజవంశానికి చెందిన సభ్యురాలు, చారిత్రక రచయిత్రి, ప్రసిద్ధ కవి అయిన పద్మశ్రీ అశ్వతి తిరునాల్ గౌరి లక్ష్మీ బాయి తన కుటుంబ సభ్యులతో కలిసి చిలుకూరు బాలాజీ ఆలయాన్ని దర్శించారు. తిరువనంతపురం చరిత్ర, పద్మనాభస్వామి దేవాలయం తదితర అంశాలపై ఆమె చేసిన రచనలు విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్శనం ద్వారా చిలుకూరు బాలాజీ ఆలయ అర్చక ట్రస్టీ కుటుంబానికి మరియు తిరువనంతపురం పద్మనాభదాస రాజవంశానికి మధ్య ఉన్న ఆధ్యాత్మిక సంబంధాన్ని మరోసారి గుర్తు చేశారు. సందర్శన సందర్భంగా ఆమెకు ఆగస్టు 2025 మేగజైన్ అందజేయబడింది. ఈ సంచికలో భక్తులు భారత ప్రధాన న్యాయవాదిని కోరుతున్న విషయాన్ని పొందుపరిచారూ. రాష్ట్రపతి మరియు గవర్నర్ల అధికారాలపై ఉన్న సుప్రీంకోర్టు 143 స్పెషల్ రెఫరెన్స్ విషయంలో న్యాయపరంగా సానుకూలంగా మార్గనిర్దేశం చేయమని వినతి. ఈ సందర్శన భారత ఆధ్యాత్మిక వారసత్వానికి నిదర్శనంగా, అలాగే రాజ్యాంగ విలువల పరిరక్షణలో భాగంగా ఒక గొప్ప సందేశంగా నిలిచింది.

## మొయినాబాద్‌లో మేకల మండీ స్థల పరిశీలన పూర్తి

**మొయినాబాద్, అక్షిత న్యూస్:**



నగర శివారు మొయినాబాద్ లో వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాలకృష్ణరెడ్డి, వైస్ చైర్మన్ జంగయ్యలు అభిప్రాయపడ్డారు. అదే విధంగా మొయినాబాద్ లో మేకల మండీ ఏర్పాటు కోసం కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి నివేదికను అందజేయడం జరుగుతుందని చెప్పారు. సోమవారం వారు మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వారు పరిశీలించారు. నగర శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ మొయినాబాద్ వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. సోమవారం మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని వారు మిగతా డైరెక్టర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. షాబాద్, చేవెళ్ల మండలాల్లో వ్యవసాయ మార్కెట్లు ఉన్నాయని... కానీ మొయినాబాద్ లో మాత్రం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా చొరవ చూపి ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. నగర శివారు ప్రాంతం కావడంతో ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొత్త జైపాల్ రెడ్డి, పాటి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీరాంరెడ్డి, కావాలి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగలా పనుల జాతర

**పేదల సంక్షేమమే లక్ష్యం**

**బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో పనుల జాతరలో భాగంగా సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మాణ పనులను ప్రారంభించారు .అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట తండాలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అడవిదేవులపల్లి మొల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. దామరచర్ల మండలం బెట్టె తండాలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేసారు. మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్, సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ, అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకుంటుందన్నారు. మారు మూల గ్రామాలలో పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించే విద్యా కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాలు ప్రతీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి, అడవిదేవులపల్లి, దామరచర్ల ఎంపీడిఓలు ఎం. శేషగిరిశర్మ, డి.జితేందర్ రెడ్డి, రాగ్యానాయక్, స్పెషల్ ఆఫీసర్ పత్యనాయక్, మిర్యాలగూడ, దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు రేఖల మమత, ఎన్. చంద్రకళ, పిఆర్ ఎఇ రాజేశ్వరి, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, డి.స్కైల్యాబ్ నాయక్, డి. రవితేజ, పొదిల శ్రీనివాస్, బసవయ్య గౌడ్, మాలి కాంతారెడ్డి, గుండు నరేందర్ చౌగాని వెంకన్న, సూర్యనాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.






## మేడారం జాతర అభివృద్ధి పనుల టెండర్లు ఆదివాసీలకే కేటాయించాలి

**మన్య సీమ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య, మన్య సీమ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్.**

**ములుగు, అక్షిత బ్యూరో:**



ములుగు ఏజెన్సీలో రెండు సంవత్సరాల కొకసారి జరిగే ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజనుల మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర అభివృద్ధి పనులకు ఏటా 100 కోట్ల రూపాయల ప్రభుత్వం నిధులు కేటాయించిన ఏ ఒక్క పని కూడా ఆదివాసి సంఘాలకు ఆదివాసి కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా టెండర్ల పేరుతో గిరిజనేతరుల కాంట్రాక్టర్లు ఇచ్చే కాసులకు, కమిషన్లకు కక్కుర్తిపడి ఇంజనీరింగ్ అధికారులు ఆదివాసులకు తీరని అన్యాయం చేస్తున్నారని, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ, దృష్టి సారించి వెనుకబడిన ఆదివాసుల పక్షాన నిలబడి ఆదివాసుల ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని విన్నవించారు. భారత రాజ్యాంగం కల్పించిన గిరిజన చట్టాల అమలు కోసం చట్టబద్ధంగా న్యాయపోరాటం చేస్తున్నప్పటికీ ములుగు జిల్లా ఏజెన్సీలో, అధికార రాజకీయ పార్టీల వల్ల వారి కార్యకర్తల వల్ల గిరిజనేతర (కాంట్రాక్టర్లు) గుత్తేదారుల ముందు ఆదివాసి సంఘాలు నిలబడ లేక పోతున్నాయి. వారితో పోటీ పడలేక పోతున్నాం, మా ఆదివాసి ఆడబిడ్డ మంత్రి సీతక్క మేడారం అభివృద్ధి పనులు నిరుద్యోగులైన ఆదివాసి సంఘాలకు కేటాయిస్తారని ఆశిస్తున్నాం, మేము చాలా అసహనానికి గురవుతున్నాం, చాలా ఆవేదన పడుతున్నాం ఆదివాసులుగా మేము ఆన్లైన్ టెండర్ల వల్ల చాలా నష్టపోతున్నాం, వెనుకబడు తున్నాం, ఇంజనీరింగ్ అధికారులు గిరజనేతర కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులకు అమ్ముడుపోయి, మా అమాయక ఆదివాసులకు నష్టం కలిగిస్తూ,మోసం చేస్తూనే ఉన్నారు. 2003 సంవత్సరంలో ఇ ప్రోక్రూట్ మెంట్ ఆన్లైన్ టెండర్ ఏర్పడి నేటికీ 22 సంవత్సరాలు, ఇంజనీరింగ్ అధికారులు చేసే తప్పుల వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు, ప్రభుత్వంపై వ్యతిరేకత తీసుకొస్తున్నారు,మంత్రి సీతక్క ఈ విషయాన్ని గమనించి అధికార పార్టీ కార్యకర్తల మాట వినకూడదని విజ్ఞప్తి చేస్తున్నాం. ఆదివాసి సంఘాలు తిరుగబడితే ఉద్యమం ఏ విధంగా ఉంటుందో ఆచరణ ద్వారా చూపిస్తాం, 2024 గత జాతరలో జరిగిన విధంగా ఈసారి మా ఆదివాసి సంఘాలను మోసం చేయకండి, ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై వెనుకబడిన అట్టడుగు అమాయక ఆదివాసీల పక్షాన ములుగు జిల్లా పత్రిక సోదరులు వాస్తవాన్ని వెలుగులోకి తీసుకురావాలని, అధికార పార్టీ రాజకీయ నాయకులకు కార్యకర్తలకు కనువిప్పు కలగాలని వారి ఆలోచన ధోరణి మారాలని ఆశిస్తూ మ ఆదివాసి సోదరులకు తెలియజేయునది, మేడారం జాతరలో షాపులు, దుకాణాల కోసం కాదు ఈ కొట్లాట షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టి సబ్ ప్లాన్ నిధులు మేడారం జాతరకు 150 కోట్లు విడుదలయితే అందులో ఏ ఒక్క ఆదివాసి కాంట్రాక్టర్కు, ఆదివాసి నిరుద్యోగులకు, ఆదివాసి సంఘాలకు అభివృద్ధి పనులు ఇవ్వకుండా గిరిజనేతరులు అడ్డుకుంటున్నారని వాటిపై ఆదివాసి సంఘాలు ఐకమత్యంతో పోరాడాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య, మన్య సీమ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు ఆదివాసులకు పిలుపునిచ్చారు.

## రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఫర్టిలైజర్ వ్యాపారులు యూరియా కొరతా ఇష్టరాజ్యంగా అధిక ధరలకు విక్రయించి దండుకుంటున్నారన్నారు**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్**

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**



రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యావని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి కుమార్ అన్నారు, సోమ వారం తెలంగాణ రైతు సంఘం పిలుపులో భాగంగా కోడంగల్ లోని మండల తహసీల్దార్ విజయ్ కుమార్ కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మెమొరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడంగల్ నియోజకవర్గంలో ఫర్టిలైజర్ వ్యాపారులు యూరియా కొరతా సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు, యూరియా కావాలంటే ఇతర మందులు తీసుకుంటేనే యూరియా ఇస్తున్నారన్నారు, ఒక్కొక్క యూరియా బస్తాపై 50 నుంచి వంద రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారన్నారు, వరి నాట్లు వేయడం పత్తి, కంది పంటలకు వర్షాలు పడడంతో యూరియా అత్యవసరం కావడంతో అధిక ధరలు వేచించి బ్లాక్ లోను కొనుగోలు చేస్తున్నారన్నారు, కోడంగల్ లో ఫర్టిలైజర్ డీలర్లు జీరో వ్యాపారం చేస్తు న్నారన్న సమాచారం ఉన్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు, రైతులు డి ఏ పి, యూరియాను అధికంగా కొనుగోలు చేస్తుంటారని దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు తమ ఇష్టరాజ్యంగా అధిక ధరలకు విక్రయించి దండుకుంటున్నారన్నారు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర బిజెపి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు, సరిపడ్డ యూరియా రాకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియాపై పోరాడకుండా కండ్లప్పగించి చూస్తూ, రైతులను ఇబ్బందులు పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు, సరిపడా యూరియాను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆశమ్మ. రాజు నాయక్. శైలజ.శంకర్ నాయక్. భాబ్యా నాయక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీసుల పర్మిషన్ తప్పనిసరి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



ఆగస్టు 27 నుండి జరగనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసి గణేష్ విగ్రహాలు ప్రతిష్టించేవారు. తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండపాల వద్ద డిజె సౌండ్ ఏర్పాటు చేయవద్దని నాంపల్లి పోలీసులు ప్రజలకు సూచించారు సోమవారం నాంపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ విగ్రహాల ఏర్పాటు పై శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన పోలీసులు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

## ఆచూకీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రావు పద్మ, భర్త వేణుగోపాల్ రెడ్డి, గృహిణి ఇంట్లో నుండి ఎవరికి తెలియకుండాఈ నెల 23న వెళ్లిపోయినట్టు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సి హెచ్ మోతిరాం తెలిపారు. తను ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు ఎరుపు రంగు చీర ధరించినది, ఎత్తు సుమారు 5'6" అడుగులు, తను ఎరుపు రంగులో ఉంటుందని తెలిపారు. మిర్యాలగూడ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సదరు మహిళ గురించి ఏమైనా ఆచూకీ తెలిసి ఉంటే మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ మోతిరాం 871 26 70149,ఎస్ఐ సైదిరెడ్డి 9014555290 ఫిర్యాది కందిమల్ల లక్ష్మమ్మ నంబర్లకు 8686304024 తెలపాలన్నారు.

## లంచం తీసుకుంటూ ఎసీబీకి పట్టుబడ్డ వ్యవసాయ శాఖ అధికారి.

**షోకాజ్ నోటీసు వెనక్కి తీసుకోవడానికి 25వేల రూపాయలు లంచం డిమాండ్.**

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహారావు లంచం తీసుకుంటూ ఎసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే ... యూరియా అమ్మకాల విషయంలో ఒక ఎరువుల దుకాణ యజమానికి షోకాజ్ నోటీసు జారీ చేసిన నర్సింహారావు, ఆ నోటీసును వెనక్కి తీసుకోవడానికి 25 వేల రూపాయల లంచం డిమాండ్ చేసినట్టు సమాచారం. ఈ మేరకు బాధితుడు ఎసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా, ఎసీబీ అధికారులు పథకం ప్రకారం నర్సింహారావు 25 వేల రూపాయలు స్వీకరిస్తున్న సమయంలో పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఎసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు పాల్గొన్నారు. నర్సింహారావును అదుపులోకి తీసుకుని మరిన్ని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఎసీబీ వర్గాలు వెల్లడించాయి.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 26 | ఆగస్టు | 2025 | పేజీలు: 08


# గులాబీ ఐక్యతకు ప్రతీక

## ఆత్మీయ సభ సక్సెస్: కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి :** ప్రజల గుండెల్లో గులాబీ పదిలం. కార్యకర్తలకు వెన్నుదన్ను. వచ్చేది మన ప్రభుత్వమే... అధైర్యం వద్దు... ఆత్మీయ సభ సక్సెస్ తోనే గులాబీ ఐక్యతకు ప్రతీక అంటూ గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ నరేన్ గార్డెన్ లో జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ..మిగతా 2లో



# పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి



### పిఓపికి బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలి

### మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

### సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సిహెచ్ ప్రియాంక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణలో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సిహెచ్ ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయం లో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమీషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ..మిగతా 2లో

# పేదలకు ఖరీదైన వైద్యం

### కోటి విలువైన లాప్రోస్కోపిక్ యూనిట్

### నల్గొండ ఆసుపత్రికి ప్రతీక్ ఫాండేషన్ చేయూత

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ధనవంతుల మాదిరిగానే పేదవారికి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో సుమారు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ యూనిట్ ను పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించగా, రాష్ట్ర మంత్రి ..మిగతా 2లో

# పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్ :** వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 59 అర్జీలను, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలసి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ..మిగతా 2లో



# ప్రజావాణికి 86 ఫిర్యాదులు

### ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

### కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణిలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ ..మిగతా 2లో

# మట్టి విగ్రహాలనే పూజించాలి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### అధికారులకు మట్టి గణపతుల పంపిణీ



**వరంగల్, అక్షిత బ్యూరో :** నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. కలెక్టరేట్ లో సోమవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్‌ను ఆవిష్కరించి ..మిగతా 2లో

## పర్యావరణ హితంగా గణేష్ చతుర్థి



మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పిఒపితో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పిఒపి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డిఎస్ జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సీఐఈ రాధాకిషన్, డిప్యూటీ డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గులాబీ ఐక్యతకు ప్రతీక

మొదటి పేజీ తరువాయి...

విస్తృతస్థాయి సమావేశాన్ని ఇంత గొప్పగా విజయవంతం కావడం పట్ల గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్క శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు, ముఖ్య నాయకులకు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, ఉద్యమకారులకు, సోషల్ మీడియా సైనికులకు, మీడియా సోదరులకు, పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలాన్ని, కార్యకర్తల ఐక్యతను నిరూపిస్తూ ఏకతాటిపై నడిచి సమావేశాన్ని ఇంత ఘనంగా జయప్రదం చేయడం కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సొంతమని, రానున్న రోజుల్లో కూడా అందరూ ఇలాగే మన ఐక్యతను నిరూపిస్తూ పార్టీ తలపెట్టె ప్రతి కార్యక్రమాల్లో చురుకుగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పెండింగ్ లేకుండా పరిష్కరించాలి





మొదటి పేజీ తరువాయి...

జరిగింది. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.

అందులో రెవిన్యూ శాఖ 44, జిల్లా పంచాయతీ 7, ఆలేరు మున్సిపాలిటీ, భువనగిరి మున్సిపాలిటీ, విద్యా,డి ఆర్డిఒ, దేవాదాయ, సర్వే ల్యాండ్, కోపరేటివ్, సివిల్ సప్లై శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.

వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఖరీదైన వైద్యం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో మెడికల్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే గర్వించదగ్గ పద్మ విభూషణ్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అధునాతన వైద్య సదుపాయాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ప్రారంభించడం సంతోషమని అన్నారు. నల్గొండ జిల్లాలో పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకుగాను గతం నుండి తాను కృషి చేస్తున్నానని, సంవత్సరంలోపే ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, 40 కోట్లతో నర్సింగ్ కళాశాలను సైతం కట్టిస్తున్నామని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల చిన్న చిన్న ఆపరేషన్లను ఇక్కడే నిర్వహించే విధంగా, పేదవారికి మేలు చేసేందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని, పద్మ విభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ విద్య పూర్తి చేసిన







విద్యార్థులకు ఏఐజి ఆసుపత్రిలో ఇంటర్న్‌షిప్ శిక్షణ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిజిహెచ్ కు వెళ్లేందుకు గాను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. పద్మ విభూషణ్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక, ఉన్నత స్థాయి ప్రమాణాలు కలిగిన లాప్రోస్కోపిక్ యూనిట్ ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అభినందించారు. దీని ద్వారా పేద ప్రజలు వివిధ రకాల శస్త్ర చికిత్సలకు హైదరాబాదు కు వెళ్ళాల్సిన అవసరం లేదని అన్నారు.

తన తండ్రి ఆశయం మేరకు పేద ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, వైద్య విద్యార్థులకు శిక్షణ, పరిశోధన వంటి వాటిలో తాను కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే ఏఐజి ఆసుపత్రిని స్థాపించడం జరిగిందని తెలిపారు.జీవితంలో అందరికీ అవకాశాలు వస్తాయని, వాటిని అందిపుచ్చుకున్న వారే ముందుకు వెళ్తారని తెలి తెలిపారు. ఏఐజి అనేది ఆస్పత్రి మాత్రమే కాదని, ఇది పరిశోధనా కేంద్రం అని ,ఇక్కడ ఇంటర్న్‌షిప్ తో పాటు, వివిధ రకాల పరిశోధనలు చేసే విద్యార్థులు సైతం ఉన్నారని చెప్పారు. కాబోయే డాక్టర్లు ఎంబీబీఎస్ పూర్తి అయిన తర్వాత ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కృషి చేయాలని చెప్పారు. నల్గొండ ప్రభుత్వ వైద్యశాల కళాశాల విద్యార్థులు ఏ ఐ జి ఆసుపత్రిలో ఇంటర్న్‌షిప్ చేసేందుకు నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. మరో గ్యాస్ ఎంట్రాలజిస్టు డాక్టర్ జివి రావు మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల చాలా బాగుందని అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. దీనివల్ల ఎన్నో సర్జరీలు పెరిగే అవకాశం ఉందని ,అంతేకాక నల్గొండ చుట్టుపక్కల ప్రాంతాల పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త, చారిటీ నిర్వాహకులు ఎస్పి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్యనాయక్, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, ఆర్డిఒ వై అశోక్ రెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్వోలు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 86 ఫిర్యాదులు

మొదటి పేజీ తరువాయి...

మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు

బేకరిలో శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు సర్టిఫికెట్ లు ప్రదానం చేసిన కలెక్టర్ ఈ సందర్భంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటల్ మేనేజ్మెంట్ ద్వారా స్వయం సహాయక మహిళలు బేకరిలో నాలుగు రోజులు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లను కలెక్టర్ అంద చేశారు.ఈ శిక్షణ లో బేకరి వస్తువులు బిస్కెట్ లు,కేకులు తదితర 16 రకాల వాటిలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన కేక్ ను కలెక్టర్ కట్ చేసి అధికారులకు అందించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న షాపులు, వ్యాపారాలు చేసే వారు బేకరి తయారీలో పొందిన శిక్షణ తమకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చేయూత పెన్షన్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు ఫేషియల్ రికగ్నిషన్ అప్ ద్వారా పంపిణీ చేస్తున్నారు.







ఫోన్ ద్వారా అప్ లో క్యాప్చర్ చేసేందుకు ప్రభుత్వం ద్వారా సమకూర్చిన శాంసంగ్ మొబైల్ ఫోన్ లు 167, ఫింగర్ క్యాప్చర్ మంత్ర డివైస్ లు కలెక్టర్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లకు అందచేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్ పి సిఈఓ వెంకట రెడ్డి, డిఆర్ డిఓ నర్సింహులు, ఆర్ డిఓ నవీన్,నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అదనపు పి.డి.శారద, డి.పి.ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజించాలి

మొదటి పేజీ తరువాయి...

అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాపులు,





జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతులను అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రెండు వేల మట్టి గణపతులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1200 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**మట్టి వినాయక విగ్రహాలు వాడాలి**

**పర్యావరణాన్ని రక్షించాలి**

**బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి**

**వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని**

**ఏసీపీ రాజు, సిఐ మహేందర్ రెడ్డి**





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి** :పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయమని ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు అన్నారు. సోమ వారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఓం చౌరస్తా లో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుడదరామిరెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాల వలన, నీళ్లు కలుషితమై ఎన్నో జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలనే పూజించాలని కోరారు. 1200 మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఉప్పరి గూడా మాజీ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా సర్పంచ్ సంగం పురం అధ్యక్షులు బూడిద రాంరెడ్డి ను ఆయన అభినందించారు.బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బుడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా 1200 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉంది అని అన్నారు. నేటి యువత రంగురంగుల వినాయక విగ్రహాలకు, పెద్దపెద్ద విగ్రహాలకు ఆకర్షితులై అలాంటి పెద్ద విగ్రహాలను తీసుకురావడం జరుగుతుంది. నేటి యువత భక్తిశ్రద్ధలతో కాకుండా వినాయకుల ముందు భజనలు కాకుండా డీజే పాటలు పెట్టుకుని నృత్యాలు చేయడం జరుగుతుంది. కావున నేటి యువత మట్టి వినాయక విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని, నేటి యువత వినాయకుల మండపాల దగ్గర భక్తిశ్రద్ధలతో భజనలు చేసి, వినాయకునికి పూజలు చేయాలని, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ఆయన నేటి యువతకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పరిగూడ ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, పేతుళ్ళ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, మడుపు గోపాల్, శేఖర్, అఖిలేష్, రమేష్ గౌడ్,జగన్, రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేత



**త్రిపురారం అక్షిత న్యూస్ ఆగస్టు 26 :-** త్రిపురారం మండల పరిధిలోని పెద్ద దేవలపల్లి గ్రామానికి చెందిన చందనబోయిన సాయికుమార్ కు 60వేయులు రూపాయలు, గుండాల కోటేసుకు 20000 రూపాయల చెక్ అదేవిధంగా మాటూరు గ్రామానికి చెందిన ధనావత్ రవీందర్ నాయక్ కి 8500 రూపాయల విలువ గల చెక్కులను త్రిపురారం మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాసరెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడిముల్ల బుచ్చిరెడ్డి, వెంకట్రామ్ నాయక్ రతన్ కలకొండ శివ, ఎంపిటిసి అంబటి రాము ఉపసర్పంచ్ రామయ్య యాదవ్ తదితరులు ఈ సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఆపద సమయంలో ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అంబటి సోమన్న ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా శృతి ఎంపిక

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎం.శృతి ఎంపికయ్యారు. అహ్మదాబాద్ లో జరిగిన జాతీయ సమ్మేళనంలో జరిగిన ఎన్నికల్లో శృతి జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైనట్లు ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు సహదేవ్ యాదవ్ ప్రకటించారు. వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కు విశేషంగా సేవలు అందించిన శృతి ప్రస్తుతం ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖకు అధ్యక్షులుగా పని చేస్తున్నారు. జాతీయ కార్య వర్గానికి ఎన్ని కైన శృతికి జాతీయ, రాష్ట్ర శాఖల ఆఫీస్ బేరర్స్ అభినందనలు




తెలిపారు.

తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు సహదేవ్ యాదవ్ తో పాటు జాతీయ నాయకత్వానికి శృతి కృతజ్ఞతలు తెలిపారు






# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

**కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్**



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** వినాయక చవితి పండుగ అనగానే మనకు కనిపించేది గణపతి విగ్రహాల కోలాహలం, అలంకరణలు,నిమజ్జనాల సందడి.కానీ మనం ఉపయోగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పి ఓ పి ) విగ్రహాలు, కెమికల్ రంగులు పర్యావరణానికి తీవ్ర ముప్పు కలిగిస్తున్నాయి.అందుకని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వినాయక చవితి పండుగ సందర్భంగా పూజలకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించాలని, వివిధ రంగుల వినాయక ప్రతిమల ద్వారా వివిధ విష రసాయనాల వలన జలాన్ని శుద్ధి చేసే నీటిలోని కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున మట్టి ప్రతిమలను వినియోగించి జల కాలుష్య నివారణకు కృషి చేద్దామని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సహజ మట్టితో చేసిన గణపతి విగ్రహాలు నిమజ్జనం తర్వాత పూర్తిగా కరిగిపోతాయని నీటిని కలుషితం చేయవని, మట్టిలో కలిసిపోయి ఎరువులా మారి భూమికి శక్తినిస్తాయని మహాదేవుని శ్రీనివాస్ అన్నారు.

# బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా ఊరేగింపు రథం పంపిణీ

**:బూడిద రాంరెడ్డి**





**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :** బూడిద రామ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో పోచారం,శేరిగుడా ,ఇబ్రహీం పట్నం ,దండుమైలారం గ్రామాలలోని ప్రధాన ఆలయాలకు ఊరేగింపు రథలను ఉప్పరిగుడా మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి ,భగీరథ సాగర్, సామల శ్రీనివాస రెడ్డి,గోరిగే రమేష్,మంగ ఐలేష్ ,శేఖర్,దండే నరసింహ, బోసుపల్లి చంద్రశేఖర్ ,మడుపు గోపాల్, గారిగే రమేష్,పోరెడ్డి సురేందర్ రెడ్డి, ఆర్మీ మోహన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ ఉపాధ్యక్షులు నరాల వెంకటేష్, అజయ్ ,వెంకటేష్ ఓరుగంటి నరసింహ గౌడ్ , వట్టిపల్లి రాంరెడ్డి ,బత్తుల వెంకటేష్ ,ఎల్లాపల్లి రాములు నల్లోళ్ల వినయ్ కుమార్, మడుపు శ్రీశైలం ,పోరెడ్డి దేవేందర్ రెడ్డి ,భీమ అర్జున్ రెడ్డి ,జన్మన్ రెడ్డి ,ఓరుగంటి,నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అడసర్లపాడు విద్యార్థి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక



**వేంసూరు, అక్షిత న్యూస్ :** ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థి కోలా గోపాలకృష్ణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలం శ్రీనివాసరావు,వ్యాయామ ఉపాధ్యాయులు జబ్బురు రాఘవ సోమవారం మీడియాకు తెలిపారు. ఈ నెల 30,31 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అథ్లెటిక్ పోటీలు జరగనున్నాయని తెలిపారు.సహచర విద్యార్థులు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు అథ్లెటిక్ క్రీడాకారుడు కోలా గోపాలకృష్ణ కు శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు

## బెయిల్ కండిషన్లు ఉల్లంఘించిన సైబర్ నేరస్తుడు అరెస్ట్



**వరంగల్, అక్షిత బ్యూరో:** మార్చి 2025లో తిరుమల హ్యాచరీస్‌లో పనిచేసే మేకల శ్రీనివాస్‌కు ఒక నకిలీ నెంబర్ నుండి మెసేజ్ వచ్చి, తన స్నేహితుడు కొత్త నెంబర్ నుండి పంపాడని నమ్మించి, ఎంఎస్, ఓం సాయి ట్రేడర్స్ అకౌంట్‌కు రూ. 1,68,00,000/- రూపాయలు పంపించేశారు. తర్వాత అది సైబర్ మోసం అని గుర్తించి, శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 21,2025 కేసు నమోదు చేశారు.విచారణలో సంజీత్ కుమార్ సింగ్ పింటూ సింగ్ (ఉ.ప్ర.) నేరానికి సంబంధించి అరెస్ట్ చేయబడి, జైలు పంపించబడ్డాడు. అనంతరం కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చి, ప్రతి ఆదివారం వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది.

అయితే, నిందితుడు 03 ఆగస్టు న హాజరు కాలేదు. దాంతో ఏసిపి సైబర్ క్రైమ్ కోర్టులో మెమో వేశారు. కోర్టు 19 ఆగస్టు న నిందితుడిని మళ్లీ అరెస్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 24 ఆగస్టు న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి, పరకాల సబ్ జైలుకు తరలించారు.బెయిల్ షరతులు ఉల్లంఘిస్తే కోర్టు ద్వారా బెయిల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారు.ఈ సందర్భంలో టిజి సిఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్, ఏసీపీ కలకోట గిరికుమార్ అభినందించారు.

## ఎలుకల మందు తీసుకున్న యువకుడికి

# అరుదైన చికిత్స

### ప్రాణాలు కాబడిన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ బృందం




**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు.మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు.అయితే కడుపు నొప్పి వాంతులు బలహీనమైన కాలేయ పనితీరు కోగులోపతి సెరి బ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు. అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ గ్యాస్ట్రో ఎంటరాలజీ సైకియాట్రీ మరియు వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్ ను ఐసియులో చేర్చారు.అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ యాంటీబయాటిక్స్ హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్స్) చేశారని పేర్కొన్నారు.ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదక రమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారి తీస్తుందని అన్నారు. ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి.అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు.పూర్తి చికిత్స తర్వాత అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు. 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు.అటువంటి విషపూరిత పదార్థాలను ప్రమాదవశాత్తు లేదా ఉద్దేశపూర్వకంగా తీసుకోవడంపై సరైన అవగాహన మరియు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ మరియు అత్యవసర వైద్యంలో ముందంజలో ఉందని అత్యాధునిక సౌకర్యాలు మరియు సంక్లిష్ట వైద్య అత్యవసర పరిస్థితులకు 24 గంటలూ సంరక్షణ అందించే అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారన్నారు.

## ఆదివాసులపై అటవీ దాడులు

### అక్రమ కేసులు ఎత్తివేయాలి.

### జాతి వివక్ష చూపుతున్న భద్రాచలం అటవీ అధికారి పై చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా




**దుమ్ముగూడెం/ అక్షితన్యూస్.** చర్ల దుమ్ముగూడెం మండలానికి చెందిన మామిడిగూడెం, దేవరపల్లి, గడ్డారి గట్టు ప్రాంతాల్లో పోడు భూముల్లో ఆదివాసులు సాగు చేస్తున్న పంటలను అటవీ అధికారులు పీకివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆదివాసి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఐటిడిఎ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.ఈ ధర్నాను ఉద్దేశించి టాగ్స్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, ఐఆవీయూ జిల్లా నాయకులు మర్మం చంద్రయ్య, జీఎస్పీ గోండు వాన జిల్లా నాయకులు ఇర్ప ప్రకాష్ మాట్లాడారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం విభాగ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ ..."చర్ల, దుమ్ముగూడెం మండలంలో అటవీ అధికారి సుజాత ఆదివాసులపై జాతి వివక్షత చూపుతూ, వారిని అవమానపరుస్తున్నారని ఆదివాసీలు అడవిలో ఉండే వారే కాబట్టి పంటలు వేసుకోవడం సరికాదంటూ వేధిస్తున్నారు. మామిడిగూడెం సర్వే నంబర్లు 62, 65లలో తరతరాలుగా సాగుచేసుకుంటూ హక్కుల పట్టాలు కలిగి ఉన్నప్పటికీ, అటవీ అధికారులు కావాలని పంటలను ధ్వంసం చేస్తున్నారు. ఆదివాసీలను ఎదగనివ్వకుండా వారిని హింసించేందుకు అక్రమ కేసులు పెడుతున్నారు. ఇది స్పష్టమైన జాతి వివక్ష" అని ఆరోపించారు.

అదే విధంగా తక్షణమే అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెల్లం రామకృష్ణ, తెల్లం శ్రీను, కొమరం జోగారావు, నరసింహారావు, మట్ట నరసింహారావు, కుంత జోగారావు, తెల్లం పెంటమ్మ, కొమరం రామక్క తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులు బాగు చేయించండి





**రామన్నపేట అక్షిత ప్రతినిధి** గ్రామాలలో రహదారులు అధ్వాన్నంగా ఉంటే.. వాటిని బాగు చేయించాలని ఆలోచన చేయని తెలంగాణ ప్రభుత్వం గద్దె దిగాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి లు అన్నారు. సోమవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ వినీత భాయ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ..మండలంలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పూర్తి చేయాలని కోరారు.ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి, కాలువలకు భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించలేదని బాధితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రామన్నపేట పట్టణం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలు ఏర్పడడంతో, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రహదారులకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేయాలని, సుభాష్ సెంటర్ నుంచి బీసీ కాలనీ వరకు డబుల్ రోడ్డుకు నిధులు ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి, కాలువలకు భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించలేదని బాధితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రామన్నపేట పట్టణం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలు ఏర్పడడంతో, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రహదారులకు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్ గా అప్గ్రేడ్ చేయాలని, సుభాష్ సెంటర్ నుంచి బీసీ కాలనీ వరకు డబుల్ రోడ్డుకు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటిపాముల శివకృష్ణ, వనం అంజయ్య, కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్, గజ్జల రాము, సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, బాత్క నరేష్, రేపాక లింగస్వామి, బందెల సంజీవ, గన్నెబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమ వారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమర్పించిన వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 151 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 58, జిడబ్ల్యూ ఎంసీ 30, గృహ నిర్మాణ శాఖ 12, సహకార శాఖ 7, పౌర సరఫరాల శాఖ 5, ఇతర శాఖలకు సంబంధించిన 39 ఫిర్యాదులు వచ్చాయి.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు మానవీయ కోణంలో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,

ఉమారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**తాహసిల్దార్‌కు వినతిపత్రం**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** రేషన్ డీలర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్తుపల్లి రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి తాహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రేషన్ డీలర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ డీలర్లకు కమిషన్ రాక ఇబ్బందులు పడుతున్నామని అప్పులపాలై జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం మా యొక్క ఇబ్బందులను అర్థం చేసుకొని పెండింగ్ లో ఉన్న ఐదు నెలల కమీషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ కూడా పెంచి ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ రేషన్ డీలర్ల ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ రేషన్ డీలర్ల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని వారికి రావలసిన పెండింగ్ కమిషన్ వెంటనే చెల్లించాలని వీటితోపాటు వారికి కమిషన్ ను కూడా పెంచి ఇవ్వాలని రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఈ విషయమై కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడారని, రాబోయే కాలంలో రేషన్ డీలర్ల సమస్యలపై వారు నిర్వహించే పోరాటాలకు సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు అప్పారావు, చెన్నారెడ్డి, వీరభద్రం, పుల్లాచారి, వెంకటేశ్వరరావు అదేవిధంగా సిపిఐ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ తడకమళ్ళ యోబు పాలకుర్తి వీరయ్య రాజశేఖర్ ఇతర రేషన్ డీలర్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలపై లైంగిక దోపిడిని సమర్థవంతంగా నిర్మూలిద్దాం

**అడిషనల్ డీసీపీ రవి, సైబర్ క్రైమ్ ఏసిపి గిరికుమార్**







**హనుమకొండ అక్షిత** సోమవారం సుబేదారిలోని అసంత భవన్ నందు చిల్డ్రన్ ఫౌండేషన్ ఇండియా బెంగళూరు, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్తంగా తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన ఎన్జీవోలకు ఆన్లైన్లో బాలల లైంగిక దోపిడిని నిర్మూలించుటలో ఎన్జీవోల పాత్రలి అనే అంశం పైన కన్సల్టేషన్ ను సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిసిపి హాజరై మాట్లాడుతూ సమాజంలో పిల్లల పట్ల ఆన్లైన్లో అత్యధికంగా నేరాలు జరుగుతున్నాయని అదే విధంగా పిల్లలు సోషల్ మీడియా ఇతర మాధ్యమాల ద్వారా కూడా కొన్ని సందర్భాలలో వారిలో కూడా నేరా ప్రవర్తన పెరుగుతుందని అదే కాకుండా అత్యధికంగా పిల్లలు ఆన్లైన్లో వేధింపులకు గురవు తున్నారని ముఖ్యంగా ఆడపిల్లలు ఆన్లైన్లో లైంగిక వేధింపుల గురవుతున్నారన్నారు.

ఈ సందర్భంగా హాజరైన తెలంగాణ రాష్ట్రాలు నుండి హాజరైన ఎన్జీవోలకు సమాజాన్ని మేల్కొల్పే విధంగా సైబర్ నేరాల పైన ముఖ్యంగా ఆన్లైన్లో బాలల పైన జరుగుతున్న లైంగిక వేధింపుల పైన సమాజ అవగాహన కొరకు సమర్ధంగావంతంగా కలిసి కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా పిల్లల పట్ల కానీ, మహిళల పట్ల ఆన్లైన్లో గాని బహిరంగ ప్రదేశాల్లో గాని అసభ్యంగా ప్రవర్తించినట్టయితే నేరుగా పోలీసు 100, లేదా 1930కు సమాచారం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసిపి కలకోట గిరికుమార్ హాజరై మాట్లాడుతూ సమాజంలో అత్యధికంగా విద్యావంతులు ఈ యొక్క సైబర్ నేరాలకు గురవుతున్నారని సైబర్ నేరాల పట్ల పిల్లలను, పెద్దలను తల్లిదండ్రులను సమాజంలో ఉన్న అన్ని వర్గాలను అప్రమత్తం చేసి దీనిపైన అవగాహన పెంచడమే దీనికి ముఖ్యమైన కార్యచరణ అని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో నందు చిల్డ్రన్ ఫౌండేషన్ బెంగళూరు ఇండియా ప్రోగ్రాం మేనేజర్ శుభ్రత్ హాజరై వర్క్ షాప్ లో పాల్గొన్న ఎన్జీవోలకు శిక్షణ మెటీరియల్ అందించారు. అతిథుల చేతుల మీదుగా పిల్లల రక్షణ మెటీరియల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ అన్నమనేని అనిల్ చంద్రరావు, మహబూబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె నాగమణి, ఎఫ్ఎం శ్రామిక వికాస కేంద్రం డైరెక్టర్ లక్ష్మణరావు , .ప్రసాద్, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ ,సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్, కార్యక్రమా నిర్వాహకుల తో పాటు తెలంగాణ రాష్ట్రాలను తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ జిల్లాల నుండి ఎన్జీవోలు హాజరవ్వడం జరిగింది.

# బిసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** బిసి ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సత్యాగ్రహ దీక్ష ఎంతో విజయవంతంగా జరిగింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు చట్టపరంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు..సత్యాగ్రహ దీక్షలో ఆర్ కృష్ణయ్య , జాతీయ ఉపాధ్యక్షులు సత్యం , తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి , తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు,ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం సీనియర్ బిజెపి నాయకులు కంజర్ల కృష్ణమూర్తి , మల్లేపల్లి గ్రామ వాస్తవ్యులైన సిరిగిరి కృష్ణమూర్తి, బీసీ సంఘాల కార్యకర్తలు, పెద్ద ఎత్తున బీసీలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేశారు.

# రూప్లా నాయక్, చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## నిరుపేద విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేసిన ఎస్సై రమణారెడ్డి




భద్రాద్రి కొత్తగూడెం/అక్షిత న్యూస్. నిస్వార్థ సేవే ఏకైక లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై రమణారెడ్డి అన్నారు. రూప్లా నాయక్ ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ సహకారంతో లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ఎంపీయుపిఎస్ పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్సై రమణారెడ్డి చేతుల మీదుగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతు రూప్లా నాయక్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడంతోపాటు సేవా భావాన్ని చాటాలన్న లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేస్తున్న రూప్లా నాయక్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, గ్రామస్తులు మాధవరావు, కిషన్, వెంకన్న, బిక్కులాల్, శోభ, కవిత, విద్యార్థుల తల్లితండ్రులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం.



యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ : బీజేపీ ఆధ్వర్యంలో నందనం లోని నీరా కేంద్రాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతాం అని అన్నారు. 566 జీవోను అమలు చేయాలని, ప్రతి సొసైటీ కి ఐదు ఎకరాలు ఇవ్వాలి, గీత కార్పోరేషన్ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించలి, వైన్స్ టెండర్ లలో 25% వాటాను సొసైటీలకు ఇవ్వాలని, రక్షణ పరికరాలు వెంటనే అందివ్వాలని, మరియు అదేవిధంగా ఎక్సైజ్సియా పెంచి గీత కార్మికులకు మోపెడ్ వాహనాలు ఇవ్వలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో నీరా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, గతం నుండి మూడు పార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్, బిఆర్ఎస్ మరి, మాదు సార్లు అధికారంలోకి వచ్చిన గాని గీత కార్మికుల సమస్యలు పరిష్కారం లేక ఇబ్బందులకు గురవుతున్నారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, కొప్పుల యాదిరెడ్డి, కదిరి అచ్చయ్య, చందా మహేందర్, పట్నం శ్రీనివాస్, జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి,భువనగిరి మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, రత్నపురం బలరాం, భువనగిరి సదానందం గౌడ్, పన్నాల చెంద్ర శేఖర్ రెడ్డి, డి.లక్ష్మీనారాయణ గౌడ్, తడిసిన మల్లారెడ్డి, కొక్కొండ లక్ష్మీనారాయణ, మేడి కొటేష్, మంగు నర్సింహ్మా రావు, బబ్బూరి సురేష్, తెల్జూరి రాములు, గాదె శేఖర్, దయ్యాల కుమార స్వామి, మట్ట ఆంజనేయులు, నాగు వినోద్ కుమార్, బూరు మణికంఠ, మంగు నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న గుడిలో కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిన కనీస వసతులు కరువాయి

## కొమురవెల్లి మల్లన్న ప్రధాన దారులు పూర్తిగా గుంతల మయం

## పట్టించుకోని ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ అధికారులు

## దేవాలయ దర్శనానికి వచ్చే ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టించుకోరూ

## కొమురవెల్లి ఆలయం చుట్టూ ప్రధాన రోడ్డు మరమ్మత్తులను తక్షణం చేపట్టాలని సిపిఎం డిమాండ్

## సిపిఎం మండల కార్యదర్శి తాడూరు రవీందర్ డిమాండ్



కొమురవెల్లి అక్షిత న్యూస్: కొమురవెల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన రోడ్లనుపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న దేవుడు అంటే తెలంగాణ రాష్ట్రంలోనే ప్రధాన దేవాలయముగా పేరు ఉన్నప్పటికీ ఆదాయ లలో గణనీయంగా ఉన్న టెంపుల్ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. ప్రభుత్వ ప్రజాప్రతినిధులు టెండర్లు వాళ్లకు వచ్చే కమిషన్ల మీద ఉన్న సోయి సాధారణమైన భక్తులకు కలిగే ఇబ్బందులపై ఒక్కరోజైనా పట్టించు కోకపోవడం దారుణం. టెంపుల కమాన్ దగ్గర దుర్వాసన వెదజల్లుతున్న పట్టించుకోని దేవాలయ అధికారులు పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు రోడ్లు గుంతలైన ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షణ లేకుండా రోడ్లు వేయడం గుంతలు పడితే కనీసం పట్టించుకున్న పరిస్థితులు లేవు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రత్యేకంగా కలెక్టర్ కొమురవెల్లి దేవాలయాన్ని పట్టించుకోని ఇక్కడున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంలోనే ప్రభుత్వాన్ని కూడా ఈ సమస్యను పరిష్కరించని ఎడల కొమురవెల్లి దేవాలయ మండల ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రభుత్వం పై పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తదని హెచ్చరించడం జరిగింది.

ఈ పరిశీలన కార్యక్రమంలో తేలు ఇస్తారి, తాడూరు మల్లేశం, పుల్లంపల్లి సాయిలు, బక్కెల్లి బాలకిషన్, సున్నం యాదగిరి, ఆరుట్ల రవీందర్, దండు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సత్యా గ్రహదీక్షకు మద్దతు తెలిపిన వల్లపుమాధవరావు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన బిసి సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలియజేసిన జాతీయ బిసి శేరిలింగంపల్లి నియోజక వర్గ అధ్యక్షులు వల్లపు మాధవరావు. సోమవారం రోజున జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సత్యాగ్రహ దీక్ష 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేసినారు. నగరం లోని ఇందిరా పార్కు దీక్ష చేయడం జరిగింది జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. బీసీలకు పార్టీ రిజర్వేషన్ కల్పించాలని వెనుకబడిన తరగతులు ప్రజలకు రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు స్థానిక సంస్థలలో ఎన్నికల్లో కంటే ముందు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు బీసీలను తొక్కే ప్రయత్నం



చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు . ప్రయత్నం రాబోయే ప్రతి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు . బీసీలంతా ఐక్యము కావాలని గర్జిస్తే మన హక్కులు మనం సాధించుకోవచ్చని ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సత్యాగ్రహదీక్ష కార్యక్రమం లో పాల్గొని మద్దతు తెలియజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు వల్లపు మాధవరావు తో పాటు, వివిధ డివిజన్ అధ్యక్షులు. కార్యదర్శులు . బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు,

# ఉద్యోగుల న్యాయపరమైన హక్కులకై టీజీ జెఎసి పోరు

## ఉద్యోగ జేఏసీ నగర శాఖ

## చైర్మన్, టీఎన్జీవోస్ నగర్ శాఖ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్ పిలుపు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ఉద్యోగ వర్గం అంతా సమిష్టిగా పోరాడాలని ఎంప్లాయిస్ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ చైర్మన్, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు కే శ్రీకాంత్ అన్నారు. తిలక్ రోడ్డులోని బీమా భవన్ లో టిజిఈజేఏసీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కొరకై రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికీ సమస్యల పరిష్కారానికి పోరాడాలని తెలిపారు. 206 సంఘాల భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసీ సుదీర్ఘ చర్చల అనంతరం... జేఏసీ చైర్మన్ మారం జగదీష్, సెక్రెటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్ ఉద్యమ కార్యాచరణను తెలుపుతూ... సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినంగా




పాటించాలని పిలుపునిచ్చారు...దానికి అనుగుణంగా హైదరాబాద్ నగర శాఖ ఉద్యోగ జేఏసీ సమావేశమై హెచ్ ఓ డి ఉద్యోగుల న్యాయమైన హక్కులు.. .సెక్రటేరియట్లో 12.5 కోటాకి సంబంధించిన ఉత్తర్వులు త్వరలో విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్స్ ని వెంటనే విడుదల చేయాలని, అన్ని హెచ్ ఓడి లలో కొత్త స్టాఫింగ్ పాటర్న్ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న అన్ని కరువు భత్యాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానించుకున్నారు. అలాగే సెప్టెంబర్ ఒకటవ తేదీ నాడు తెలుగు లలిత కళాతోరణంలో సిపిఎస్ అంతం కోసం జరిగే పెన్షన్ విద్రోహ దినాన్ని అన్ని హెచ్వోడి ఉద్యోగులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కో చైర్మన్ మరియు టీజీవో నగర శాఖ అధ్యక్షులు గండూరి వెంకటే , టీజీవో నగర శాఖ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రెటరీ పి.హరికృష్ణ, ఏ శ్రీనివాస్, డి శివకుమార్, బి లక్ష్మయ్య, జీవీ కృష్ణ, మహమ్మద్ అతిక్ పాషా, రాజేందర్, ఎస్ ప్రవీణ్ కుమార్, అర్మని రాజు, పి ఎల్ స్వామి, ప్రభాకర్ రెడ్డి, అపరంజిని సురేందర్ రెడ్డి, జి సత్యనారాయణ మొదలగువారు సమావేశంలో పాల్గొన్నారు మరియు సమావేశానంతరం సిపియస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సీజన్ వ్యాధుల్లో అమాయక ప్రజలపై అనుమతిలేని మెడికల్ షాపుల

# ఆర్ఎంపిల దందా



**నాగారం అక్షిత న్యూస్ :-** మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సీజన్ వ్యాధుల్లో అమాయక ప్రజలపై అనుమతి లేని మెడికల్ షాపుల ఆర్ఎంపిల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా కొనసాగుతుంది. వైద్య, విద్యకు సంబంధం లేని వ్యక్తులు తమ సొంతంగా మందుల షాపులు పెట్టుకొని, డాక్టర్ల మాదిరిగా ప్రవర్తిస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో సెలగాటమాడుతున్నారు. చట్టబద్ధంగా ఒక మెడికల్ షాప్ నడపాలంటే, ప్రభుత్వ అనుమతి ఫార్మసిస్ట్ లైసెన్స్, డ్రగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అవి ఏమి లేకుండా మందులు అమ్మడం నేరం. కానీ నాగారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆర్ఎంపిలు ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి స్వయంగా మెడికల్ షాపులు పెట్టుకొని లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. వర్షాకాలం రాగానే జలుబు, దగ్గు, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా వంటి సీజన్ వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయి. ఇదే అదునుగా భావించిన ఆర్ఎంపి డాక్టర్ లు అమాయక ప్రజలపై బ్రహ్మ హస్తం వేసి వేలాది రూపాయలు దండుకుంటున్నారు. గ్రామంలో సరైన టైంలో ప్రభుత్వ వైద్య సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వలన, రైతులకు, కూలీలకు, సాధారణ ప్రజలకు అవగాహన లోపం వలన, గ్రామంలో ఉన్న ఆర్ఎంపిలను, అనుమతి లేని మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్నారు. ఈ బలహీనతను ఆసరా చేసుకొని ఆర్ఎంపిలు, ఫేక్ మెడికల్ షాపులు, తమ దందా మోసగాళ్ల మాదిరిగా నడుపుతున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న ఈ షాపుల్లో అవసరం లేని మందులు, గడువు ముగిసిన టాబ్లెట్లు, ఇంజెక్షన్లు వాడుతున్నారు, వైద్యరంగంలో ఉన్న నైతిక విలువలు, నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇలాంటి దందా నడిపిస్తూ అసలు సమస్య చిన్నదే అయినా, అధిక మోతాదులో యాంటీబయోటిక్స్, స్టేరాయిడ్స్ వాడించడం వలన రోగుల ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారి పోతుందని నిపుణులు అంటు న్నారు. అర్హత లేని నకిలీ వైద్యంతో ప్రజల ప్రాణా లు తీస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. డాక్టర్ అని అనిపించుకోవడానికి ఇంజెక్షన్లు వేస్తూ రోగి పరిస్థితిని క్లిష్టం చేసిన సంఘటనలు ఆయా గ్రామాలలో చాలాసార్లు చూసిన పరిస్థితి. సీజనల్ వ్యాధుల్లో సరైన నిర్ధారణ (డయాగ్నసిస్) చేయకపోవడం వల్ల రోగికి సరైన చికిత్స అందక, పెద్ద ఆసుపత్రికి చేరేసరికి ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. అమాయక ప్రజలు నమ్మకంతో వెళ్లిన ఈ మెడికల్ షాపులు, ఆర్ఎం పిల వద్ద సరైన వైద్యం కాకుండా వ్యాధిని మరింత పెంచేలా పరిస్థితిలు మారిపోతున్నాయి. ప్రభుత్వ ఆరోగ్యశాఖ తరచు తనిఖీలు చేసి, అనుమతి లేని మెడికల్ షాపులను మూసి వేయకపోతే ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడిపోతాయని నిపుణులు సూచిస్తున్నారు. సీజన్ వ్యాధుల సమయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యవసరమని మేధావులు అభిప్రాయపడు తున్నారు. ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసరమని పలువురు ప్రభుత్వానికి సూచించారు. సీజన్ వ్యాధుల్లో ప్రజల అమాయకత్వాన్ని దోపిడీ చేస్తున్న ఆర్ఎంపిలు, అనుమతి లేని మెడికల్ షాపుల దందా ఆగకపోతే గ్రామీణ ఆరోగ్య పరిస్థితి మరింత దయనీయమవుతుందని, సరైన ప్రభుత్వ వైద్య సౌకర్యాలు అందించడంతో పాటు, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజల ప్రాణాలను కాపాడవచ్చుని, ఆర్ఎంపిల దందాను అరికట్ట వచ్చని పలువురు నిపుణుల, మేధావుల అభిప్రాయాలను తెలియజేస్తున్నారు.

## ఇంద్ర ధనస్సును తలపించేలా రంగురంగుల గగనతలం



**నాగారం అక్షిత న్యూస్ :-** మండల పరిధిలోని లక్ష్మాపురం, పస్తాల ఎక్స్ రోడ్డు కూరగాయల అంగడి ప్రాంతమందు ఆదివారం సాయంకాలం 6:30 గంటల ప్రాంతంలో ఆకాశం ఎరుపెక్కి ఇంద్రధనస్సును తలపించేలా గగనతలం చూపరులను ఆకట్టుకుంది. ఈ దృశ్యం చూసిన ప్రజలు ఆనందాల కేరింతలతో మురిసిపోయారు. నాగారం - తుంగతుర్తి ప్రధాన రహదారిపై ఆకాశంలో ఎరుపు, నీలం వివిధ రంగులు కనిపించాయి. ఈ ప్రకృతి అహ్లాద వాతావరణం చూపరులను ఆకట్టుకుంది. ఆకాశం ఒక్కసారిగా రంగురంగుల కాంతులతో మెరిసిపోయింది. ఎరుపు, నారింజ, పసుపు, ఆకుపచ్చ, నీలం, ఆకాశీ ఉదా రంగులు వరుసగా ఆకాశాన్ని అలంకరించాయి. పకృతి తన చిత్రకళను ఆ నీలాకాశంపై అద్భుతంగా ఆవిష్కరించినట్లుగా కనిపించింది. ఆ దృశ్యం చూసి ప్రతి ఒక్కరి మనస్సు మైమరిచిపోయింది. రైతులు, పిల్లలు, పెద్దలు, ఆకాశం వైపు చూపుతూ ఆనందంతో అరవగా, పెద్దలు ఆ అందమైన క్రాంతులను తమ హృదయాల్లో నిలుపుకున్నారు, అది కేవలం ఒక ప్రకృతి సంఘటన మాత్రమే కాదు మానవ హృదయానికి సంతోషం, శాంతి, ఆహ్లాదం పంచే పకృతి వరం.

## గణేష్ , దుర్గమాత ఉత్సవ మండపాలకు ఉచిత కరెంటు

**కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం.**

**రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు.**



**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే గణేష్, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఉత్సవాలు మరింత ఉత్సాహభరితంగా, కన్నుల పండుగలా జరగాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని తెలిపారు. ఉత్సవాల నిర్వాహకులకు కరెంటు భారం లేకుండా ప్రజలకు ఆధ్యాత్మికోత్సాహాన్ని కలిగించేందుకు తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో ఉపయుక్తమని కొత్వాల అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉచిత విద్యుత్ నిర్ణయం ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రివర్గ సహచరులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు,

భక్తులు తగు జాగ్రత్తలు పాటించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కొత్వాల శ్రీనివాసరావు సూచించారు.

# ఇబ్రహీంపట్నం నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించొద్దు

**రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఆదాయం**

**ఇబ్రహీంపట్నంలో అరకొర వసతులతో అద్దె భవనంలో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు**

**పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**పాత బస్టాండ్లో అసంపూర్తిగా ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని వెంటనే పూర్తి చేయాలి**

**బిజెపి ఫ్లోర్ లీడర్ ముత్యాల భాస్కర్**






**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపును ఖండిస్తూ ఈ రోజు ఇబ్రహీంపట్నం మున్సిపల్ సాగర్ రోడ్డు పైన భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్,నాయిని సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు, వివిధ మండలాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఇబ్రహీం పట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తుక్కుగూడ సమీపంలోని మంఖాలకు తరలించాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ భారీ ధర్నా నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా ఎస్ఆర్ఓ తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,లేనియెడల తీవ్ర స్థాయిలో పోరాటం చేస్తామని,గతంలో పాత బస్టాండ్ దగ్గర శంకుస్థాపన చేసినటువంటి భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేసి యావత్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలను ఏకం చేసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి , స్థానిక మాజీ కౌన్సిలర్ టేకుల రామ్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర స్వామి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి విజయకుమార్ రజక్ , బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సందీప్, బీజేవైఎం జిల్లా నాయకులు ముత్యాల అనిల్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి,బీజేపీ మున్సిపల్ జనరల్ సెక్రటరీలు జనగే శ్రీనివాస్ యాదవ్,పంది మహేందర్ ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్ చెరుకూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూర్ పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు



**అడ్డగూడూర్ అక్షిత ప్రతినిధి:** యూరియా కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు పీఏసీఎస్ వద్ద యూరియా కోసం సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి రైతులు బారులు తీరారు. గత వారం నుంచి యూరియా కొరతతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.రైతులు వ్యవసాయ పనులు పక్కనపెట్టి ఎరువుల దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. మండలంలో ఏ ఎరువుల దుకాణంలో యూరియా అడిగిన బస్తా యూరియా కూడా లభించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడ్డగూడూరు పీఏసీఎస్ వద్ద ఒక ఎకరానికి ఒక యూరియా బస్తానే ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడ్డ గూడూరు అక్షిత ప్రతినిధి పిఏసీఎస్ సీఈవో వెంకటేశ్వర్లు వివరణ కోరగా సోమవారం 600 బస్తాల యూరియా వచ్చిందని ,మధ్యాహ్నం 2 గంటల వరకే యూరియా అయిపోయిందని, యూరియా ఇంకా రెండు మూడు రోజుల తర్వాత వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కొరుతున్నారు.

## కుటుంబ సమేతంగా మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి సోమవారం రాజ్యసభ సభ్యులు కె లక్ష్మణ్ వారి కుటుంబ సభ్యులతో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసుకున్నారు. వారికి అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. స్వామివారి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం మరియు శేష వస్త్రాలు ఆశీర్వచనం అందించారు.

ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహణాధికారి అన్నపూర్ణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి క్షేత్రాని కేంద్ర ప్రభుత్వం ప్రసాద స్కీం నందు చేర్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అందుకు స్పందించిన డాక్టర్ లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. వారి ఎంపీ నిధుల ద్వారా 1000 గజాల స్థలంలో అతిథి గృహం ఏర్పాటుకు నిధులు ఇస్తానని దానికి సంబంధించిన ప్లాన్ ఎస్టిమేట్లు తయారుచేసి పంపియమని చెప్పారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం

### పర్యావరణంను పరిరక్షిద్దాం

### పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ను వివేకానంద నగర్ లో పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ కార్యలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ప్రారంభించి , పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రజలకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని , ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలు పంపీణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని, మట్టి వినాయకుల పంపీణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండలాని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కాలనీ వాసులు ప్రతి ఒక్కరు సమాజ హితం మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణంను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.వినాయక ప్రతిమలను చేసేది మట్టితో అలకరించేది ఆకులతో, పూజించేది పూలతో ,నిమజ్జనం చేసేది నీటితో గణపతి అంటే ఆకృతి కాదు, ప్రకృతి మన సనాతన సంస్కృతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించా లని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు.అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పి ఏ సి ఎమ్మెల్యే చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఏం డి ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,

జోగిపేట భాస్కర్, అష్రాఫ్, లక్ష్మణ్ రావు,ఆనంద్, సిపిఎం శోభన్, అశోక్ రెడ్డి , కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణసాయి ఎంక్లేవ్ కాలనీ సమస్యలను దశలవారి పరిస్కరిస్తాం

### కార్పొరేటర్ శ్రీకాంత్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీ వాసులు కాలనీలో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.సమస్య ల పై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీవాసులు సభ్యులు పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఈ రోజు తమను కలవడం జరిగినది అని, కృష్ణ సాయి ఎంక్లేవ్ కాలనీలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పి ఎ సి ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కృష్ణ సాయి ఎంక్లేవ్ కాలనీలో తలెత్తినటువంటి డ్రైనేజీ మంచినీటి కొరత, సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని, డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని,మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని. శ్రీకాంత్ తెలిపారు, ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని,డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కె కృష్ణ చారి,సాయి బాబు, వీరేందర్,బివిఎన్ ప్రసాద్వెంకట్ రెడ్డి,శ్రీధర్, సురేందర్నాథ్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తు

### ధర్మానాయక్ డిప్యూటీ డైరెక్టర్



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** "దూరవిద్య ద్వారా ప్రతి ఒక్కరికీ మంచి భవిష్యత్తు సాధ్యం" అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ధర్మనాయక్ అన్నారు. భువనగిరిలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి డిగ్రీ కాలేజ్ స్టడీ సెంటర్ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే విద్యాసంవత్సరం నుండి కొత్త కోర్సులు ప్రవేశపెడతామని తెలిపారు.సైన్స్ ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతానని ధర్మనాయక్ చెప్పారు. అలాగే ప్రతి కౌన్సిలర్ కనీసం 50 అడ్మిషన్లు తీసుకురావాలని కోరారు. "కౌన్సిలర్స్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి మూలస్తంభాలు" అని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని పిలుపునిచ్చారు.స్టడీ సెంటర్ 144లోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ, ఈ నెల 30 వరకు డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతాయని తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించే ఈ ఓపెన్ యూనివర్సిటీ ఉద్యోగులు, గృహిణులు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వారికి చదువు కొనసాగించేందుకు ఎంతో ఉపయోగకరమని వివరించారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఈ యూనివర్సిటీ డిగ్రీ ఇతర విశ్వవిద్యాలయాల డిగ్రీలతో సమానమని స్పష్టం చేశారు.అదేవిధంగా సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్ విద్యార్థులు ట్యూషన్ ఫీజులు చెల్లించడానికి కూడా ఈ నెల 30 వరకు చివరి అవకాశం ఉందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం స్టడీ సెంటర్ జాక్ట్ బొజ్జ బాలయ్య 9000 590545ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బి. బాలయ్య, లెక్చరర్లు పి. బాల్రెడ్డి, కే. కిష్టయ్య, ఎన్. సత్యనారాయణ, ఎన్. సుధా, బి. పాండురంగం, కే. బాలరాజు, ఎండి. ఆసిఫ్ అలీ, ఎస్. లింగమూర్తి, ఎస్.ఎస్.వి.ఎన్. శివప్రసాద్, ఎండి. అత్తర్ ఫారిన్, డి. పాండురంగం, ఆర్. బాలరాజు తదితరులు పాల్గొన్నారు.